http://www.agnidharanews.com

# అగ్నిధార

నిజాల నిప్పు కణిక

ఆదివారం 28 సెప్టెంబర్ 2025

ఎడిటర్: చేగొండ రవి కుమార్ యాదవ్

పేజీలు : 5 వెల : 5/-

Published from Peddapalli Ciculated by Hyderabad, , , Sangareddy, jagityala, Rangareddy, Khammam,Medchal Medak Siddipet, Nalgonda, , warangal, Nizamabad

## విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ.. అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న అగ్నిధార తెలుగు దినపత్రికలో పనిచేయుటకు అనుభవం, ఆసక్తి గల వారికి అవకాశం కలదు. అన్ని జిల్లాలు, డివిజన్లు, మున్సిపల్ మరియు మండల కేంద్రాల్లో విలేకరులు కావలెను.

ఆసక్తి కలిగినవారు సంప్రదించగలరు

సెల్ : 80088 17828

## ప్రజాస్వామ్యంలో పవర్ ఆఫ్ ఓటుకి దెబ్బ తగులుతోంది




- ఓటు చోరీపై మహేష్ గౌడ్ సంచలన ఆరోపణలు
- ఓటు చోరీపై ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ సంధించిన ప్రశ్నలకు మోదీ ప్రభుత్వం జవాబు చెప్పాలి
- టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ డిమాండ్
- దేశంలో 80 శాతం మంది ప్రజలు ఓటు చోరీ జరిగిందని నమ్ముతున్నారు
- ఓటు చోరీ విషయంలో ప్రతి గ్రామంలో వందకు పైగా సంతకాలను సేకరిస్తున్నాం



## ఆ పార్టీకి ఓటేస్తే బీజేపీకి వేసినట్లే..

- ప్రచారంలో జోరు పెంచిన నటుడు విజయ్
- 2026 అసెంబ్లీ ఎన్నికల్లో టీవీకే, డీఎంకే మధ్యే పోటీ
- ఆచరణ సాధ్యం కాని హామీలు ఇవ్వనన్న విజయ్
- అవకాశవాద ఒప్పందాలతో తమిళనాడుకు ద్రోహం చేయనని వ్యాఖ్య
- బీజేపీతో ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా పొత్తు ఉండదని స్పష్టీకరణ

# నైపుణ్యంపై యువత ఫోకస్ పెట్టాలి

- తెలంగాణను మూడు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే లక్ష్యం
- మట్టిలో మాణిక్యాలను వెలికి తీసి యువతకు నైపుణ్యాన్ని అందించాలని తమ ప్రభుత్వం ప్రయత్నిస్తోంది
- నైపుణ్యం లేకపోతే సర్టిఫికెట్లు ఎందుకూ ఉపయోగపడవు
- 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను తీర్చిదిద్దుతాం
- సాఫ్ట్‌వేర్ కోర్సులతోనే విదేశాల్లో ఉద్యోగాలు వస్తాయని అనుకోవద్దు: సీఎం రేవంత్‌రెడ్డి



హైదరాబాద్

యువతకు నైపుణ్యం అందించాలన్న లక్ష్యంతో యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని తమ ప్రభుత్వం ఏర్పాటు చేసిందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను తీర్చిదిద్దుతామని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ పునర్ నిర్మాణంలో యువత భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు రేవంత్ రెడ్డి. మల్లెపల్లిలో అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ ప్రారంభోత్సవం శనివారం జరిగింది. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఉమ్మడి రాష్ట్రంలో మొట్టమొదట 1956లో ఐటీఐలను ప్రారంభించారని గుర్తుచేశారు. మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతిక నైపుణ్యాన్ని అందించాలన్న ఆలోచన గత ప్రభుత్వాలు చేయలేదని చెప్పుకొచ్చారు. కోర్సులను అప్‌గ్రేడ్ చేయకపోవడంతో కాలక్రమేనా - మిగతా3లో

## రాజ్యసభకు కేజ్రీవాల్?

- పంజాబ్ నుంచి రాజ్యసభకు పోటీలో ఉంటారని మళ్లీ ఊహాగానాలు
- ఆప్ నుంచి రాజ్యసభ సభ్యుడిగా ఉండి, ఇటీవలి ఉప ఎన్నికలో లుథియానా వెస్ట్ అసెంబ్లీ స్థానానికి జరిగిన ఉప ఎన్నికలో గెలుపొందిన అరోరా స్థానంలో కేజ్రీవాల్ పోటీలో ఉంటారన్న చర్చ
- రాజ్యసభ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడటంతో ఈ అంశం తెరపైకి





## డబుల్ ఇంజిన్ వేగంతో రాష్ట్రాభివృద్ధి

- ఒడిశాలో ప్రధాని మోదీ
- 60,000 కోట్లకు పైగా విలువైన అభివృద్ధి ప్రాజెక్టులు
- ఇక్కడి ప్రజలకు 50 వేల పక్కా ఇళ్లను అందించాం
- గిరిజన సమాజంలో వెనుకబడిన వారికి కూడా మేము ప్రత్యేక సహాయం అందిస్తున్నాం
- ఏ దేశమైనా ఆర్థికంగా సాధికారత సాధించాలంటే నౌకా నిర్మాణంపై దృష్టి సారించాలి
- డబుల్ ఇంజిన్ వేగంతో రాష్ట్రం అభివృద్ధి చెందుతోంది'



## చట్టం ప్రకారమే బీసీ రిజర్వేషన్లపై ముందుకెళ్లాలి

- తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టు సూచన
- బీసీ రిజర్వేషన్ల జీవోపై దాఖలైన పిటిషన్‌పై విచారణ
- రిజర్వేషన్ల జీవోను కొట్టివేయాలని మాధవరెడ్డి పిటిషన్ వేసిన విషయం తెలిసిందే
- బీసీల రిజర్వేషన్ల జీవో గెజిట్ కాకపోవచ్చని హైకోర్టుకు తెలిపిన ఏజీ సుదర్శన్‌రెడ్డి.

## భారీ సంఖ్యలో ఐపీఎస్ అధికారుల బదిలీ

- సీనియర్లతో సహా 23 మంది ఐపీఎస్‌ల బదిలీలు
- రాష్ట్ర పరిపాలనా యంత్రాంగంలో ప్రభుత్వం ఒక పెను మార్పునకు శ్రీకారం
- రాష్ట్రంలో అత్యంత కీలకమైన పోలీస్ వ్యవస్థతో సహా ముఖ్య విభాగాలకు చెందిన 23 మంది ఐపీఎస్ అధికారులను తక్షణమే బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ
- ఈ మార్పుతో రాష్ట్ర హోంశాఖ, పౌర సరఫరాల శాఖ, ఆర్టీసీ వంటి ప్రధాన శాఖల్లో కొత్త సారథులు
- ఈ బదిలీల పరంపరలో అత్యంత కీలకమైన నియామకం



హైదరాబాద్

తెలంగాణ రాష్ట్ర పరిపాలనా యంత్రాంగంలో ప్రభుత్వం ఒక పెను మార్పునకు శ్రీకారం చుట్టింది. రాష్ట్రంలో అత్యంత కీలకమైన పోలీస్ వ్యవస్థతో సహా ముఖ్య విభాగాలకు చెందిన 23 మంది ఐపీఎస్ అధికారులను తక్షణమే బదిలీ చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మార్పుతో రాష్ట్ర హోంశాఖ, పౌర సరఫరాల శాఖ, ఆర్టీసీ వంటి ప్రధాన శాఖల్లో కొత్త సారథులు బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ బదిలీల పరంపరలో అత్యంత కీలకమైన నియామకం, మీడియా వర్గాలతోపాటు, ప్రజల దృష్టిని ఆకర్షించింది. అదే హైదరాబాద్ నగర పోలీస్ - మిగతా3లో

## ఇండియాలో స్వదేశీ 4జీ సేవలు

- బీఎస్ఎన్ఎల్ ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న స్వదేశీ 4జీ సేవలను దేశవ్యాప్తంగా అందుబాటులోకి తెచ్చింది
- పూర్తి భారతీయ పరిజ్ఞానంతో రూపొందించిన ఈ 'భారత్ టెలికాం స్టాక్' నెట్‌వర్క్‌ను జాతికి అంకితం చేశారు
- ఈ చారిత్రాత్మక ఘట్టం ద్వారా టెలికాం రంగంలో ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యం దిశగా దేశం ఒక కీలక మైలురాయిని అధిగమించింది.




## ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ల విచారణ షెడ్యూల్ విడుదల

- అనర్హత పిటిషన్లపై సోమవారం నుంచి అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ విచారణ
- 12 గంటలకు కాలె యాదయ్య, ఒంటిగంటకు మహిపాల్‌రెడ్డి, మధ్యాహ్నం 3 గంటలకు బండ్ల కృష్ణమోహన్ విచారణకు హాజరుకానున్నారు
- అక్టోబర్ 1న మరోసారి విచారణ కొనసాగనుంది.

హైదరాబాద్

ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ల విచారణ షెడ్యూల్ విడుదలైంది. సోమవారం నుంచి అనర్హత పిటిషన్లపై విచారణ ప్రారంభం కానుంది. అనర్హత పిటిషన్లపై ఎల్లుండి నుంచి అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ విచారణ చేయనున్నారు. ఎల్లుండి ఉదయం 11 గంటలకు ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌ను విచారించనున్నారు. 12 గంటలకు కాలె యాదయ్య, ఒంటిగంటకు మహిపాల్‌రెడ్డి, మధ్యాహ్నం - మిగతా3లో





## దేశంలో చొరబడేందుకు ఉగ్రవాదులు కాచుకుకూర్చున్నారు

- బీఎస్ఎఫ్ ఐజీ అశోక్ యాదవ్
- తాజాగా నియంత్రణ రేఖ వెంబడి లాంచ్ ప్యాడ్స్ దగ్గర ఉగ్రమూకలు కాపు కాస్తున్నాయి
- ఉగ్రవాదులను ఎదుర్కొనేందుకు భద్రతా సిబ్బంది అప్రమత్తంగా ఉన్నారు
- చొరబాటుయత్నాలను భగ్నం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నాం

# డబుల్ ఇంజిన్ వేగంతో రాష్ట్రాభివృద్ధి

**భువనేశ్వర్ :** 'ఇప్పటివరకు మా ప్రభుత్వం దేశవ్యాప్తంగా నాలుగు కోట్లకు పైగా పక్కా ఇళ్లను నిర్మించింది. ఒడిశాలో ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝీ, అతని బృందం అభివృద్ధి కోసం పాటుపడుతోంది. ఇక్కడి ప్రజలకు 50 వేల పక్కా ఇళ్లను అందించాం. గిరిజన సమాజంలో వెనుకబడిన వారికి కూడా మేము ప్రత్యేక సహాయం అందిస్తున్నాం. ఏ దేశమైనా ఆర్థికంగా సాధికారత సాధించాలంటే నౌకా నిర్మాణంపై దృష్టి సారించాలి. బీజేపీ ప్రభుత్వం ఈ దిశగా ప్రధాన అడుగు వేసింది. నౌకా నిర్మాణాన్ని ప్రోత్సహించేందుకు మేము రూ. 70 వేల కోట్ల ప్యాకేజీని ఆమోదించాం. ఇది భారతదేశానికి రూ. 4.5 లక్షల కోట్ల పెట్టుబడిని తెస్తుంది. డబుల్ ఇంజిన్ వేగంతో రాష్ట్రం అభివృద్ధి చెందుతోంది' అని ప్రధాని మోదీ తన ఒడిశా పర్యటనలో పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ సెప్టెంబర్ 27న ఒడిశాలో వివిధ అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించారు. ఝార్సుగూడలో, టెలికమ్యూనికేషన్స్, రైల్వేలు, ఆరోగ్య సంరక్షణ, ఉన్నత విద్య, నైపుణ్య అభివృద్ధి, గ్రామీణ గృహనిర్మాణం తదితర రూ. 60 వేల కోట్లకు పైగా విలువైన బహుళ ప్రాజెక్టులకు ప్రధాని మోదీ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఝార్సుగూడలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు.



ఈరోజు ప్రారంభమైన బెర్హంపూర్-ఉధ్నా అమృత్ భారత్ రైలు గుజరాత్‌లోని ఒడియా ప్రజలకు ప్రయోజనం చేకూరుస్తుందని ఝార్సుగూడ ర్యాలీలో ప్రధాని మోదీ పేర్కొన్నారు. బీఎస్ఎన్ఎల్‌కు చెందిన స్వదేశీ 4జీ సేవలు ఈరోజు ప్రారంభమయ్యాయని అన్నారు. ఈ ర్యాలీకి ముందు ప్రధాని నరేంద్ర మోదీ అంత్యోదయ గృహ యోజన కింద 50 వేల మంది లబ్ధిదారులకు ఇళ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఈ పథకం కింద వికలాంగులు, వితంతువులు, ప్రాణాంతక వ్యాధులతో బాధపడుతున్నవారు, ప్రకృతి వైపరీత్యాల బాధితులతో పాటు బలహీన గ్రామీణ కుటుంబాలకు పక్కా గృహాల నిర్మాణానికి ఆర్థిక సాయం అందించనున్నారు.

డిజిటల్ ఇండియా ఫండ్ కింద, 18,900 కంటే ఎక్కువ 4ఉ టవర్లు నిర్మించడం జరిగింది. ఇవి మారుమూల ప్రాంతాలతోపాటు, సరిహద్దు, వామపక్ష తీవ్రవాద ప్రభావిత ప్రాంతాలలోని సుమారు 26,700 గ్రామాలను కలుపుతాయి. ఈ టవర్లు 2 మిలియన్లకు పైగా కొత్త వినియోగదారులకు సేవలు అందిస్తాయి. ఈ టవర్లు సౌరశక్తితో నడిచేవి, వీటిని భారతదేశంలో అతిపెద్ద గ్రీన్ టెలికాం టవర్ కాంప్లెక్స్‌గా, స్థిరమైన మౌలిక సదుపాయాల వైపు ఒక అడుగు ముందుకు వేస్తాయి ప్రధాని మోదీ శంకుస్థాపన చేసి, అనేక రైల్వే ప్రాజెక్టులను జాతికి అంకితం చేశారు. ఇవి కనెక్టివిటీని, ప్రాంతీయ అభివృద్ధిని పెంచుతాయి. వీటిలో సంబల్పూర్-సరళ రైలు ఫ్లైఓవర్ శంకుస్థాపన, కోరాపుట్-బైగూడ లైన్ డబ్లింగ్, మనబార్-కోరాపుట్-గోర్పూర్ లైన్ ఉన్నాయి. ఈ ప్రాజెక్టులు ఒడిశా తోపా పొరుగు రాష్ట్రాల మధ్య వస్తువులు, ప్రజా రవాణానున మెరుగుపరుస్తాయి. స్థానిక పరిశ్రమలు, వాణిజ్యాన్ని కూడా బలోపేతం చేస్తాయి. బెర్హంపూర్-ఉధ్నా (సూరత్) మధ్య నడిచే అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్‌ను ప్రధాని మోదీ జెండా ఊపి ప్రారంభించారు. ఇది అంతర్ రాష్ట్ర ప్రయాణాన్ని సులభతరం చేస్తుంది. పర్యాటకాన్ని పెంచుతుంది. ఉపాధి అవకాశాలను సృష్టిస్తుంది. బెర్హంపూర్‌లోని ఓఐఅఉ మెడికల్ కాలేజీ, సంబల్పూర్‌లోని ఎఏటూంఖీ లను ప్రపంచ స్థాయి సూపర్-స్పెషాలిటీ ఆసుపత్రులుగా అప్‌గ్రేడ్ చేయడానికి ప్రధాని మోదీ శంకుస్థాపన చేశారు.

# ఆ పార్టీకి ఓటేస్తే బీజేపీకి వేసినట్లే..

తమిళనాడుకు చెందిన ప్రముఖ నటుడు, తమిళగ వెట్రి కళగం పార్టీ అధ్యక్షుడు విజయ్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో జోరు పెంచారు. శనివారం తమక్కల్ జిల్లాలోని వెస్టర్న్ కొంగు రీజియన్‌లో విజయ్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా తమిళనాడులో అధికారంలో ఉన్న డీఎంకే పైన, కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీపైన విమర్శల వర్షం కురిపించారు.

వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో అధికార డీఎంకే పార్టీకి ఓటు వేస్తే బీజేపీకి వేసినట్లేనని విజయ్ అన్నారు. ఎన్నికల్లో ఓటమి భయంతో స్టాలిన్ ప్రభుత్వం బీజేపీతో పొత్తు పెట్టుకోవాలని చూస్తోందని ఆరోపించారు. పరిస్థితులకు అనుగుణంగా మారిపోవడం డీఎంకే నేతలకు వెన్నతో పెట్టిన విద్య అని విమర్శించారు. ఇలాంటి అవకాశవాద రాజకీయాలను ప్రోత్సహించొద్దని ప్రజలకు సూచించారు. ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా తాము ఎప్పటికీ బీజేపీతో పొత్తు పెట్టుకునే ప్రసక్తి లేదని స్పష్టం చేశారు. అవకాశవాద ఒప్పందాలతో తమిళనాడు రాష్ట్రానికి ఎన్నటికీ ద్రోహం చేయబోమని ఆయన తేల్చి చెప్పారు. ఈరోజు డీఎంకేకు ఓటు వేస్తే అది పరోక్షంగా బీజేపీకి ఓటు వేయడమే అవుతుందని అన్నారు. అధికార డీఎంకే కేంద్ర ప్రభుత్వంతో రహస్య ఒప్పందం



కుదుర్చుకుందని ఆయన ఆరోపించారు. భవిష్యత్తులో తమిళనాడులో టీవీకే ప్రభుత్వం ఏర్పడితే రోడ్లు, పరిశుభ్రమైన తాగునీరు, ఆరోగ్య సంరక్షణ, మహిళల భద్రత వంటి ప్రాధాన్యతాంశాలపై ప్రత్యేక దృష్టి సారిస్తుందని, ఆచరణ యోగ్యమైన ప్రణాళికలను మాత్రమే తాము ప్రకటిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఆకాశంలో కోటలు నిర్మించాలనే ఆలోచన తమకు లేదని ఆయన స్పష్టం చేశారు. అమెరికా తరహా రోడ్లు నిర్మిస్తామని ఆచరణకు అందని హామీలు ఇవ్వబోమని ఆయన తేల్చి చెప్పారు.

నమక్కల్ తమిళ స్ఫూర్తికి నిదర్శనంగా నిలిచిన భూమి అని ఆయన అభివర్ణించారు. నమక్కల్‌కు చెందిన పి. సుబ్బరాయన్ అణగారిన వర్గాలకు రిజర్వేషన్ హక్కుల సాధన కోసం అవిశ్రాంతంగా పోరాడారని గుర్తు చేశారు.

గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అధికార డీఎంకే ఇప్పటికీ అమలు చేయలేకపోయిందని విజయ్ విమర్శించారు. ప్రతిపక్ష పార్టీ అన్నాడీఎంకే నేతలు కూడా తమ నాయకురాలు జయలలిత ఆదర్శాలను మరిచిపోయారని ఎద్దేవాచేశారు. పైకి 'అమ్మ' పేరును జపిస్తున్నప్పటికీ బీజేపీతో పొత్తు పెట్టుకోవడానికి రహస్యంగా చర్చలు కొనసాగిస్తున్నారని మండిపడ్డారు.

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఇప్పటివరకు తమిళనాడుకు రాష్ట్రానికి చేసిన మేలు ఏమైనా ఉందా అని ప్రశ్నించారు. తమిళగ వెట్రి కళగం పార్టీ ప్రజల అభివృద్ధికి కృషి చేస్తుందని చెప్పారు. రానున్న ఎన్నికల్లో ప్రధాన పోరు టీవీకేకు, డీఎంకేకు మధ్య జరగనుందన్నారు. కాగా తమిళనాడులో అసెంబ్లీ ఎన్నికలు వచ్చే ఏడాది జరగనున్నాయి. ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా కొత్తగా ఏర్పాటైన టీవీకేతో సహా ప్రధాన రాజకీయ పార్టీలు ఇప్పటి నుంచే కసరత్తులు మొదలుపెట్టాయి.

# వాంగ్‌చుక్‌కు పాక్‌తో సంబంధాలు.. పక్కా ఆధారాలున్నాయి: డీజీపీ

**లేహ్:** లద్దాఖ్ పర్యావరణ ఉద్యమకారుడు, సామాజికవేత్త సోనమ్ వాంగ్‌చుక్‌ను పోలీసులు నిన్న(సెప్టెంబర్ 26 శుక్రవారం) అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. లద్దాఖ్ రాజధాని లేహ్‌లో జరిగిన హింసాకాండలో నలుగురు మరణించగా, 70 మంది గాయపడ్డారు. యువతను రెచ్చగొట్టి హింసను ప్రేరేపించాడన్న కారణంతో జాతీయ భద్రతా చట్టం(ఎన్ఎస్ఏ) కింద డీజీపీ ఎస్.డి.సింగ్ జమ్వాల్ ఆధ్వర్యంలో సోనమ్ వాంగ్‌చుక్‌ను ఆయన సొంత గ్రామంలో అదుపులోకి తీసుకున్నారు. ఇదిలా ఉండగా.. సోనమ్ వాంగ్‌చుక్‌కు పాకిస్థాన్‌తో సంబంధాలున్నాయంటూ లద్దాఖ్ డీజీపీ ఎస్‌డీ సింగ్ జామ్వాల్ శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో సంచలన ప్రకటన చేశారు. పాక్‌తో



సంబంధాలు ఉన్నట్లు దర్యాప్తులో తేలిందన్న డీజీపీ.. పొరుగు దేశం బంగ్లాదేశ్‌ను కూడా ఆయన సందర్శించినట్లు లద్దాఖ్ డీజీపీ వెల్లడించారు. ఓ పాకిస్థాన్ ఇంటెలిజెన్స్ అధికారితో వాంగ్‌చుక్‌కు సంబంధాలున్నాయని పేర్కొన్న డీజీపీ.. తమ వద్ద ఆధారాలు కూడా ఉన్నాయంటూ స్పష్టం చేశారు. పాక్‌లో జరిగిన ఓ కార్యక్రమానికి కూడా వాంగ్‌చుక్ హాజరైనట్లు తేలిందన్నారు. కాగా, లద్దాఖ్‌లో అశాంతి, ఉద్రిక్తతలకు వాంగ్‌చుక్ కారణమంటూ కేంద్ర హోంశాఖ ఆరోపించిన సంగతి తెలిసిందే. అరబ్ వసంతం, నేపాల్ జెన్%-%జెడ్ ఉద్యమాల గురించి యువతకు నూరిపోస్తూ, వారిని రెచ్చగొట్టేలా ప్రకటనలు చేస్తూ హింసను ప్రేరేపిస్తున్నారని మండిపడింది. అయితే, కేంద్ర ప్రభుత్వం తనపై చేసిన ఆరోపణలను వాంగ్‌చుక్ ఖండించారు. హింస వెనుక తన ప్రమేయం లేదని తేల్చిచెప్పారు.

## పాలస్తీనాకు మద్దతు ఇవ్వడమంటే.. యూదులను చంపడమే: నెతన్యహూ

**న్యూయార్క్:** ఐక్యరాజ్యసమితి సమావేశాల్లో ఇజ్రాయిల్ ప్రధాని బెంజిమిన్ నెతన్యహూ ప్రసంగిస్తున్న సమయంలో కొన్ని దేశాల ప్రతినిధులు వాకౌట్ చేశారు. ఈ ఘటన శుక్రవారం జరిగింది. కొన్ని



దేశాల ప్రతినిధులు మాత్రం నెతన్యహూ మాట్లాడుతున్న సమయంలో లేచి నిలబడి చప్పట్లు కొట్టారు. పాలస్తీనాకు ప్రత్యేక హోదా ఇవ్వాలని వాదిస్తున్న పశ్చిమ దేశాలను నెతన్యహూ తప్పుపట్టారు. యూదులను ఊచకోత కోసేందుకు పశ్చిమ దేశాలు ప్రయత్నిస్తున్నట్లు ఆయన ఆరోపించారు. గాజాలో రెండేళ్లుగా దాడి చేస్తున్న ఇజ్రాయిల్‌ను ఆపేందుకు ప్రపంచ దేశాలు ప్రయత్నిస్తున్నాయి. అమెరికా కూడా తన వంతు ప్రయత్నంగా దౌత్యపరమైన చర్చల ద్వారా ఇజ్రాయిల్ దూకుడు అడ్డుకునే ప్రయత్నం చేసింది. కానీ ఆ ప్రయత్నాలు ఫలించడం లేదు. ఫ్రాన్స్, బ్రిటన్, ఆస్ట్రేలియా, కెనడా దేశాలకు చెందిన ప్రతినిధులు పాలస్తీనా స్టేట్‌కు ఆమోదం తెలిపారని, హమాస్ నేరాలను చూసి కూడా వాళ్లు మద్దతు ఇచ్చారని నెతన్యహూ ఆరోపించారు. పాలస్తీనాకు మద్దుతు ఇవ్వడం అంటే యూదుల్ని చంపడమే అని ఆయన అన్నారు. ఇజ్రాయిల్ దాడుల వల్ల గాజాలో గత రెండేళ్ల నుంచి 65 వేల మంది మరణించినట్లు తెలుస్తోంది.

## నేనేం వారాంతపు రాజకీయ నాయకుడిని కాదు విజయ్‌పై ఉదయనిధి స్టాలిన్ విమర్శలు

ఇంటర్నెట్‌డెస్క్: తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో తమిళ నటుడు, తమిళగ వెట్రి కళగం పార్టీ వ్యవస్థాపకుడు విజయ్ ప్రతి శనివారం ప్రచార కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈక్రమంలో తమిళనాడు ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ విజయ్‌పై పరోక్ష విమర్శలు చేశారు. రాజకీయ నాయకుడిగా తన కార్యక్రమాలను వారంలో ఒక రోజుకు మాత్రమే పరిమితం చేయడానికి తానేమీ ఇతర నేతల్లా వారాంతపు రాజకీయ నాయకుడిని కాదన్నారు. "నేను శనివారాల్లో మాత్రమే బయటకు వచ్చే నాయకుడిని కాదు. ఆదివారాల్లో కూడా నేను ప్రయాణిస్తూనే ఉంటాను. అంతెందుకు ఈ రోజు ఏ రోజు అనేది కూడా నాకు తెలియదు" అని ఉదయనిధి పేర్కొన్నారు. తమిళనాడు భాజపా మాజీ అధ్యక్షుడు అన్నామలై సైతం విజయ్ ప్రచారశైలిని తప్పుబట్టారు. విజయ్ తెర వెనక నిలబడి మాట్లాడుతున్నారని.. ముందుగా ఆయన బయటకు రావాలన్నారు. రాజకీయ నాయకుడంటే వారాంతాల్లో మాత్రమే కాకుండా 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. కానీ అందుకు విరుద్ధంగా విజయ్ కేవలం శని, ఆదివారాల్లోనే ప్రజలకు అందుబాటులోకి వస్తారన్నారు. తాము ఏడాది పొడవునా ప్రజల్లోనే ఉంటామన్నారు. కాబట్టి ఎన్నికల్లో ప్రజలు ఆలోచించి తగిన నిర్ణయం తీసుకోవాలని సూచించారు. టీవీకే నిజమైన రాజకీయ పార్టీగా ఉండాలనుకుంటే ఆ పార్టీ అధినేత, ఇతర నేతలు తమ వైఖరిని మార్చుకోక తప్పదన్నారు.



**బిహార్ మహిళల ఖాతాల్లోకి పదేసి వేలు**

పాఠశాలలు, కళాశాలల విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా ఉండేందుకే శనివారాల్లో ప్రచారాలు నిర్వహించాలనే నిర్ణయం తీసుకున్నట్లు తమిళగ వెట్రి కళగం పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. ఇదిలాఉంటే.. తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు వచ్చే ఏడాది జరగనున్నాయి. టీవీకేతో సహా ప్రధాన రాజకీయ పార్టీలు ఇప్పటినుంచే కసరత్తు చేస్తున్నాయి. రాష్ట్రంలో విజయ్ అధికార డీఎంకేను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. భాజపా పైనా విమర్శనాస్త్రాలను సంధిస్తున్నారు.

## ఇండియాలో స్వదేశీ 4జీ సేవలు




**న్యూఢిల్లీ :** ప్రభుత్వ రంగ టెలికాం సంస్థ భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ (బీఎస్ఎన్ఎల్) ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న స్వదేశీ 4జీ సేవలను దేశవ్యాప్తంగా అందుబాటులోకి తెచ్చింది. శనివారం ఒడిశాలోని ఝార్సుగూడలో జరిగిన ఒక కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ ఈ సేవలను లాంఛనంగా ప్రారంభించారు. పూర్తి భారతీయ పరిజ్ఞానంతో రూపొందించిన ఈ 'భారత్ టెలికాం స్టాక్' నెట్‌వర్క్‌ను జాతికి అంకితం చేశారు. ఈ చారిత్రాత్మక ఘట్టం ద్వారా టెలికాం రంగంలో ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యం దిశగా దేశం ఒక కీలక మైలురాయిని అధిగమించింది. ఈ కార్యక్రమంలో భాగంగా, సుమారు రూ.37,000 కోట్ల వ్యయంతో, సౌరశక్తితో పనిచేసే 97,500 మొబైల్ 4జీ టవర్లను ప్రధాని మోదీ ప్రారంభించారు. దేశంలోని ప్రతి గ్రామానికి 4జీ సేవలు అందించాలనే లక్ష్యంతో చేపట్టిన '100 శాతం 4జీ సాచురేషన్ ప్రాజెక్టు'కు కూడా ఆయన శ్రీకారం చుట్టారు. ఈ ప్రాజెక్టు ద్వారా ఒడిశాలోని 2,472 గ్రామాలతో సహా దేశవ్యాప్తంగా సరిహద్దు, మారుమూల, తీవ్రవాద ప్రభావిత ప్రాంతాల్లోని 26,700కు పైగా గ్రామాలకు తొలిసారిగా హైస్పీడ్ ఇంటర్నెట్ సేవలు అందుబాటులోకి రానున్నాయి. దీంతో సుమారు 2.2 కోట్ల మంది పౌరులకు ప్రయోజనం చేకూరనుంది. ఈ స్వదేశీ 4జీ నెట్‌వర్క్ రూపకల్పనలో బీఎస్ఎన్ఎల్‌తో పాటు దేశీయ టెక్ దిగ్గజాలైన టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్), సెంటర్ ఫర్ డెవలప్‌మెంట్ ఆఫ్ టెలిమాటిక్స్ (సీ-డాట్), తేజస్ నెట్‌వర్క్స్ లిమిటెడ్ కీలక పాత్ర పోషించాయి. ఈ ప్రాజెక్టులో భాగంగా టీసీఎస్ డేటా సెంటర్ల ఏర్పాటు, నెట్‌వర్క్ నిర్వహణ వంటి బాధ్యతలను నిర్వర్తించగా, సీ-డాట్ కోర్ అప్లికేషన్‌ను, తేజస్ నెట్‌వర్క్స్ బేస్ స్టేషన్లు, రేడియో పరికరాలను అందించాయి. లక్షకు పైగా సైట్లలో ఈ స్వదేశీ పరికరాలను విజయవంతంగా నెలకొల్పారు. ఈ నెట్‌వర్క్ పూర్తిగా క్లౌడ్ ఆధారితమైనది కావడంతో, భవిష్యత్తులో సులభంగా 5జీకి అప్‌గ్రేడ్ చేసేందుకు వీలుంటుందని అధికారులు తెలిపారు. ఈ విజయంతో, సొంతంగా 4జీ, ఆపై టెక్నాలజీలను అభివృద్ధి చేసిన డెన్మార్క్, స్వీడన్, దక్షిణ కొరియా, చైనా వంటి అతికొద్ది దేశాల సరసన భారత్ నిలిచింది. టెలికాం పరికరాల కోసం విదేశాలపై ఆధారపడటాన్ని తగ్గించి, జాతీయ భద్రతను బలోపేతం చేయడంలో ఇది కీలక ముందడుగు అని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

**గ్రామీణ భారత్‌కు డిజిటల్ వరం**

ఈ సందర్భంగా బీఎస్ఎన్ఎల్ సీఎండీ రాబర్ట్ జె. రవి మాట్లాడుతూ, "ఇది జాతి గర్వించదగ్గ చారిత్రాత్మక విజయం. టీసీఎస్, తేజస్ నెట్‌వర్క్స్, సీ-డాట్ భాగస్వామ్యంతో నిర్మించిన మా స్వదేశీ 4జీ నెట్‌వర్క్, ఆత్మనిర్భర్ భారత్ నినాదానికి నిలువుటద్దం" అని అన్నారు. టీసీఎస్ సలహాదారు, తేజస్ నెట్‌వర్క్స్ ఛైర్మన్ ఎన్. గణపతి సుబ్రమణియం మాట్లాడుతూ, "సొంతంగా టెలికాం టెక్నాలజీని అభివృద్ధి చేసిన అతికొద్ది దేశాల సరసన భారత్‌ను నిలబెట్టడం మాకు గర్వకారణం. బీఎస్ఎన్ఎల్‌లో ఈ నెట్‌వర్క్‌ను విజయవంతంగా వ్యవస్థీకృతం చేయడం దేశంలోని ప్రతి మూలకు శక్తివంతమైన డేటా, వాయిస్ నెట్‌వర్క్‌ను తీసుకెళ్లడంలో చరిత్రాత్మకమైనది" అని వివరించారు. గ్రామీణ ప్రాంతాల్లో డిజిటల్ విద్య, స్మార్ట్ వ్యవసాయ పద్ధతులు, 24 గంటల టెలిమెడిసిన్ వంటి సేవలు అందుబాటులోకి రావడానికి ఈ నెట్‌వర్క్ దోహదపడుతుంది. ప్రధాని మోదీ కలలు కన్న 'డిజిటల్ ఇండియా' లక్ష్య సాధనలో ఈ స్వదేశీ 4జీ నెట్‌వర్క్ ఒక మైలురాయిగా నిలిచిపోతుందని విశ్లేషకులు పేర్కొంటున్నారు

## రాజ్యసభకు కేజ్రీవాల్?



**న్యూఢిల్లీ:** ఆప్ చీఫ్ అరవింద్ కేజ్రీవాల్ పంజాబ్ నుంచి రాజ్యసభకు పోటీలో ఉంటారని మళ్లీ ఊహాగానాలు మొదలయ్యాయి. ఆప్ నుంచి రాజ్యసభ సభ్యుడిగా ఉండి, ఇటీవలి ఉప ఎన్నికలో లుథియానా వెస్ట్ అసెంబ్లీ స్థానానికి జరిగిన ఉప ఎన్నికలో గెలుపొందిన అరోరా స్థానంలో కేజ్రీవాల్ పోటీలో ఉంటారన్న చర్చ జరుగుతోంది. అయితే, రాజ్యసభ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడటంతో ఈ అంశం తెరపైకి వచ్చింది. ఖాళీగా ఉన్న రాజ్యసభ స్థానాలకు అక్టోబర్ 24న ఓటింగ్ కాగా, నామినేషన్ల దాఖలుకు అక్టోబర్ 13 ఆఖరు తేదీ. రాజ్యసభకు వెళితే జాతీయ అంశాలపై ఎన్‌డీయేను ఢీకొట్టడంతో పాటు పలు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలను ప్రభావితం చేయగలరన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇదిలా ఉండగా.. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో ఆప్(%ూూ్రా%)నకు భారీ షాక్ తగిలిన విషయం తెలిసిందే. ఆ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ సహా అగ్రనేతలు మనీశ్ సిసోదియా, సత్యేందర్ జైన్ ఓడిపోయారు. ఢిల్లీ అసెంబ్లీ స్థానంలో కేజ్రీవాల్ మూడు వేల ఓట్ల తేడాతో ఓటమి పాలయ్యారు. ఇక్కడ బీజేపీ అభ్యర్థి పర్వేశ్ సాహిబ్ సింగ్ వర్మ విజయం సాధించారు.

## దేశంలో చొరబడేందుకు ఉగ్రవాదులు కాచుకుకూర్చున్నరు

అంతర్జాతీయ సరిహద్దును దాటుకొని దేశంలోకి చొరబడేందుకు పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు చేస్తున్న ప్రయత్నాలను భారత సైన్యం ఎప్పటికప్పుడు తిప్పికొడుతోంది. అయినా ఉగ్రవాదులు తమ ప్రయత్నాలు కొనసాగిస్తూనే ఉన్నారు. తాజాగా నియంత్రణ రేఖ వెంబడి లాంచ్ ప్యాడ్స్ దగ్గర ఉగ్రమూకలు కాపు కాస్తున్నాయని బీఎస్ఎఫ్ ఐజీ అశోక్ యాదవ్ తెలిపారు. కశ్మీర్ లోయలోకి చొరబడేందుకు ఉగ్రమూకలు నియంత్రణ రేఖ వెంబడి కాపు కాస్తున్నాయని నిఘా వర్గాల నుంచి సమాచారం అందినట్లు ఆయన వెల్లడించారు. ఉగ్రవాదులను ఎదుర్కొనేందుకు భద్రతా సిబ్బంది అప్రమత్తంగా ఉన్నారని, చొరబాటుయత్నాలను భగ్నం చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. శీతాకాలం ప్రారంభానికి ముందు ఉగ్రముఠాలు కశ్మీర్‌లోకి ప్రవేశించడానికి ప్రయత్నిస్తుంటాయని అన్నారు. బాందిపొరా, కుప్వారా సెక్టార్లలోని ఎల్ఓసీ మీదుగా ఉన్న లాంచ్ ప్యాడ్‌లలో ఉగ్రవాదుల ఉనికి ఉన్నట్లు గుర్తించామని అశోక్ యాదవ్ తెలిపారు. ఉగ్రవాదులు కశ్మీర్‌లోకి చొరబడడానికి తగిన సమయం కోసం వేచి చూస్తున్నారని, అయితే వారి చొరబాటు యత్నాన్ని భగ్నం చేయడానికి జమ్ముకశ్మీర్‌లో బీఎస్ఎఫ్, సైన్యం అలర్ట్‌గా ఉన్నాయని చెప్పారు.

# నైపుణ్యంపై యువత ఫోకస్ పెట్టాలి

-మొదటిపేజీ తరువాయి

ఐటీఐలు నిర్వీర్యమయ్యాయని తెలిపారు. తాము అధికారంలోకి వచ్చాక ఐటీఐలను పునరుద్ధరించాలనే ఆలోచన చేశామని వివరించారు. ఇవాళ ఐటీఐలను అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్స్‌గా అప్‌గ్రేడ్ చేశామని తెలిపారు. సంకల్పం ఉంటే సాధ్యం కానిది ఏదీ లేదని పేర్కొన్నారు. తమ ప్రభుత్వ చిత్తశుద్ధికి ఇవాళ ప్రారంభించుకున్న 65 ఏటీసీలే నిదర్శనమని ఉద్ఘాటించారు. తెలంగాణలో 65 ఏటీసీలను పూర్తి చేశామని తెలిపారు. నేడు మరో 51 ఏటీసీలను మంజూరు చేశామని అన్నారు. ఏడాదిలోగా 51 ఏటీసీల నిర్మాణం పూర్తి చేస్తామని నొక్కిచెప్పారు. నైపుణ్యం లేకపోతే సర్టిఫికెట్లు ఎందుకూ ఉపయోగపడవని చెప్పుకొచ్చారు. మట్టిలో మాణిక్యాలను వెలికి తీసి యువతకు నైపుణ్యాన్ని అందించాలని తమ ప్రభుత్వం ప్రయత్నిస్తోందని పేర్కొన్నారు సీఎం రేవంత్‌రెడ్డి.

**నైపుణ్యంపై యువత ఫోకస్ పెట్టాలి..**

"ఆటో మొబైల్ ఇండస్ట్రీలో విస్తృతంగా ఉద్యోగ అవకాశాలు ఉన్నాయి. కానీ పరిశ్రమకు అవసరమైన స్కిల్స్ యువతలో లేవు. రాష్ట్రంలో నైపుణ్యం ఉన్న ఉద్యోగులు దొరకడం లేదని ఆటోమొబైల్ వ్యాపారులు అన్నారు. రూ.2400 కోట్ల వ్యయంతో 65 ఏటీసీలను ఏర్పాటు చేశాం. ఒక్కొక్క దాంట్లో సుమారు 200 మంది ప్రవేశాలు పొందుతున్నారు. వీటిలో



శిక్షణ పొందుతున్న అందరికీ ఉద్యోగాలు లభిస్తున్నాయి. ఇదే స్ఫూర్తితో మరో 51 ఏటీసీలను మంజూరు చేస్తున్నాం. వీటిలో శిక్షణ పొందే వారికి ప్రతి నెల రూ.2 వేల స్టైఫండ్ ఇచ్చే ఆలోచన చేస్తాం. నిరుద్యోగుల పోరాటం వల్లే మనకు తెలంగాణ సాకారమైంది. రాష్ట్రం వచ్చాక పదేళ్లు గడిచినా యువత ఆకాంక్షలు నెరవేరలేదు. కేవలం సాఫ్ట్‌వేర్ కోర్సులతోనే విదేశాల్లో ఉద్యోగాలు వస్తాయని అనుకోవద్దు. ఏటీసీలో శిక్షణ పొంది జర్మనీలో నెలకు రూ.3.50 లక్షలు జీతం వచ్చే ఉద్యోగాలు పొందిన వారు ఉన్నారు. చదువు, సాంకేతిక నైపుణ్యం మాత్రమే మన తలరాతను మారుస్తాయి. సాంకేతిక నైపుణ్యం లేకపోతే ఈరోజుల్లో దేనికి కొరగాని పరిస్థితి. గంజాయి కేసుల్లో అధికంగా ఇంజినీరింగ్ విద్యార్థులే దొరకడం దురదృష్టకరం. గంజాయికి బానిసలై తల్లిదండ్రులకు క్షోభ కలిగించవద్దు" అని రేవంత్‌రెడ్డి సూచించారు

'సాంకేతిక నైపుణ్యంపై యువత ఫోకస్ పెట్టాలి. జర్మనీ, జపాన్ దేశాలు కూడా మన ముందు మోకరిల్లే రోజు వస్తుంది. చదువు ఒక్కటే మీ తలరాతను మారుస్తుంది. మీ తలరాతలు మారాలంటే అది మీ చేతుల్లోనే ఉంది. మా ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను వినియోగించుకుని సాంకేతిక నైపుణ్యాన్ని పెంచుకోండి. డ్రగ్స్, గంజాయి ఈ సమాజానికి పట్టిన చీడ.. వ్యసనాలకు బానిస కాకండి. తల్లిదండ్రులకు బాధను మిగల్చకండి. ఏటీసీల్లో చదువుకున్న విద్యార్థులకు ఆర్టీసీలో అప్రంటీస్ ఇవ్వాలని మంత్రి పొన్నం ప్రభాకర్‌కి సూచిస్తున్నా. ఏటీసీల్లో చదివే విద్యార్థులకు ప్రతీ నెలా రూ.2 వేలు స్కాలర్‌షిప్ అందించేలా ఆర్థికమంత్రిని ఒప్పిస్తాం. ఈ బాధ్యతను మంత్రి శ్రీధర్ బాబు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నా. యువత భవిష్యత్ కోసం మేము ప్రణాళికలు రచిస్తున్నాం. ఉద్యోగ అవకాశాలను ఇచ్చేందుకు జపాన్ సిద్ధంగా ఉంది. మనిషికి తెలివి, పని చేసే కమిట్‌మెంట్ ఉంటే.. ఉన్నత స్థానానికి చేరుకోవచ్చు. విదేశాల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఒక ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేస్తాం. మీ భవిష్యత్‌కు పునాదులు వేస్తాం' అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

# భారీ సంఖ్యలో ఐపీఎస్ అధికారుల బదిలీ

-మొదటిపేజీ తరువాయి

కమిషనర్ (సీపీ) పోస్టు. రాష్ట్ర రాజధాని, టెక్నాలజీ హబ్ అయిన హైదరాబాద్‌లో శాంతిభద్రతలను పర్యవేక్షించే అత్యున్నత బాధ్యతను సీనియర్ ఐపీఎస్ అధికారి సజ్జనార్‌కు అప్పగిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. హైదరాబాద్ నగరంలో శాంతిభద్రతలు, సైబర్ క్రైమ్స్, ట్రాఫిక్ నిర్వహణ, ముఖ్యంగా ముఖ్యమంత్రి, రాష్ట్ర స్థాయి ప్రముఖుల భద్రతను పర్యవేక్షించే ఈ కీలక స్థానంలో సజ్జనార్ నియామకం రాష్ట్ర పోలీసు యంత్రాంగానికి కొత్త శక్తిని ఇవ్వనుంది.

**హోంశాఖకు సీవీ ఆనంద్**

రాష్ట్ర హోంశాఖ పరిపాలనా వ్యవహారాల్లో పటిష్టతను తీసుకురావడానికి ప్రభుత్వం అత్యంత కీలకమైన మరో నిర్ణయం తీసుకుంది. హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా సీవీ ఆనంద్‌ను నియమించింది. పోలీస్ బలగాల నిర్వహణ, ఆస్తులు, మౌలిక సదుపాయాలు, రక్షణ సంబంధిత విధాన నిర్ణయాలు హోంశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఆధ్వర్యంలో ఉంటాయి. సీవీ ఆనంద్ నియామకం ద్వారా, రాష్ట్ర పోలీస్ వ్యవస్థకు చెందిన సీనియర్ అధికారి, పరిపాలనా విభాగాన్ని పర్యవేక్షించడం వలన, లా అండ్ ఆర్డర్ విభాగాలు, పరిపాలన మధ్య సమన్వయం మరింత మెరుగుపడే అవకాశం ఉంది. ఈ నియామకం ద్వారా పాలనలో వేగం, నిర్ణయాల్లో స్పష్టత పెరుగుతాయని ప్రభుత్వం ఆశిస్తోంది.

**ఇంటెలిజెన్స్ డీజీగా విజయ్ కుమార్**

ఏదైనా రాష్ట్రంలో శాంతిభద్రతల నిర్వహణకు, ప్రభుత్వాన్ని రక్షించడానికి మూల స్తంభంలా పనిచేసే విభాగం



ఇంటెలిజెన్స్ . కీలకమైన సమాచారాన్ని సేకరించడం, ఉగ్రవాద బెదిరింపులను, అంతర్గత భద్రతా సమస్యలను ముందుగానే పసిగట్టడం ఈ విభాగం బాధ్యత. ప్రభుత్వం ఇంటెలిజెన్స్ డీజీగా విజయ్ కుమార్‌ను నియమించడం ద్వారా, రాష్ట్రంలో శాంతిభద్రతల నిర్వహణకు సంబంధించిన ముందస్తు వ్యూహాలను పటిష్టం చేయడానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు స్పష్టమవుతోంది. ఒక కీలక సమయంలో, అత్యంత నమ్మకస్తుడైన, అనుభవజ్ఞుడైన అధికారికి ఈ బాధ్యతలు అప్పగించడం వ్యూహాత్మక చర్యగా చెప్పవచ్చు. ప్రభుత్వం విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగంలో, అవినీతి నిరోధక శాఖలో (ఏసీబీ) కూడా సమర్థులైన అధికారులను నియమించింది. విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డీజీగా శిఖా గోయల్‌ను ప్రభుత్వం నియమించింది. ప్రభుత్వ పథకాల అమలులో లోపాలు, అవకతవకలను గుర్తించడంలో ఈ విభాగం కీలక పాత్ర పోషిస్తుంది. శిఖా గోయల్ నియామకం ద్వారా విజిలెన్స్ విభాగానికి కొత్త దిశానిర్దేశం లభించనుంది. అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) విషయానికి వస్తే, ప్రస్తుతం సీఐడీ అదనపు డీజీగా ఉన్న చారుసిన్హాకు ఏసీబీ డీజీగా అదనపు బాధ్యతలు అప్పగించింది. ఒక సీనియర్ అధికారి అదనపు బాధ్యతలు స్వీకరించడం వలన, ఏసీబీ విచారణల్లో సమగ్రత, పారదర్శకత పెరుగుతాయని అంచనా. స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్ డీజీగా స్వాతిలక్రాకు అదనపు బాధ్యతలు అప్పగించారు.

1. ఆర్టీసీ ఎండీగా నాగిరెడ్డి నియమితులయ్యారు. ఆర్టీసీ ఆర్థిక స్థిరత్వం, ప్రజలకు రవాణా సౌకర్యాన్ని మెరుగుపరచడం నాగిరెడ్డి ముందున్న ముఖ్య లక్ష్యాలుగా ఉన్నాయి. ఇప్పటి వరకు ఈ విభాగంలో సజ్జనార్ తన మార్క్ చూపించారు. దాన్ని కొనసాగిస్తా లేదంటే ప్రత్యేక స్టైల్‌ను అనుసరిస్తారా అనే ఆసక్తి ఉంది.

2. పౌరసరఫరాల ప్రిన్సిపల్ సెక్రటరీగా స్టీఫెన్ రవీంద్రను నియమించారు. ఆహార భద్రత, రేషన్ పంపిణీ వంటి అత్యంత సున్నితమైన, ప్రజలతో ప్రత్యక్ష సంబంధం ఉన్న ఈ శాఖ బాధ్యతలను స్టీఫెన్ రవీంద్రకు అప్పగించడం ద్వారా, పంపిణీ వ్యవస్థలో పారదర్శకతను పెంచాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు స్పష్టమవుతోంది.

మొత్తం 23 మంది ఐపీఎస్ అధికారులను బదిలీ చేస్తూ ప్రభుత్వం జారీ చేసిన ఈ ఉత్తర్వులు, కేవలం అధికారుల మార్పులు మాత్రమే కాదు. రాష్ట్రంలో పోలీసు వ్యవస్థ, ముఖ్య పాలనా విభాగాలకు సమర్థత, అనుభవం కలిగిన అధికారులను నియమించడం ద్వారా, పాలనా యంత్రాంగాన్ని మరింత దృఢంగా మార్చాలనే ప్రభుత్వ సంకల్పం ఇందులో కనిపిస్తోంది.

# రసవత్తరంగా జూబ్లీహిల్స్ బై పోల్స్

హైదరాబాద్ : తెలంగాణ రాజకీయాల్లో జూబ్లీహిల్స్ ఉపఎన్నికలు గతంలో ఎన్నడూ లేని విధంగా తీవ్ర ఉత్కంఠ రేపుతున్నాయి. సిట్టింగ్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ అకాల మృతితో ఉప ఎన్నిక అనివార్యమైంది. త్వరలో నోటిఫికేషన్ విడుదల కాబోతోంది. ఇప్పటికే ప్రధాన పార్టీలలో ఎమ్మెల్యే సీటు కోసం పోటీ పీక్స్ కు చేరుకుంది. తాజాగా బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా సిట్టింగ్ ఎమ్మెల్యే, దివంగత నేత మాగంటి గోపీనాథ్ భార్య సునీతకు టిక్కెట్ ఖారారు చేసింది బిఆర్ఎస్. ఇక మిగిలింది కాంగ్రెస్ , బిజెపి వంతు. ఇప్పటికే బిసి అజెండాతో ముందుకెళ్తున్నట్లు ప్రకటించిన అధికార కాంగ్రెస్ పార్టీ, బిసి అభ్యర్దినే జూబ్లిహిల్స్ ఎమ్మెల్యే బరిలో దింపేందుకు సిద్దమైంది. ముందస్తు వ్యూహంలో భాగంగా మైనర్టీలను బుజ్జగించే మాస్టర్ ప్లాన్‌తో అజారుద్దీన్‌కు ఎమ్మెల్సీ ఇచ్చింది. అంతకు ముందు వరకూ తనకే జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే టిక్కెట్ అంటూ పబ్లిక్‌గా ప్రకటనలు చేసే అజారుద్దీన్‌ను అలా కట్టడి చేయగలిగింది కాంగ్రెస్ అధిష్టానం. ఇప్పుడు మిగిలింది బిసి అభ్యర్దిని ప్రకటించడం మాత్రమే. అయితే ఇక్కడే కాంగ్రెస్ కు అస్సలు కష్టాలు మొదలయ్యాయి. జూబ్లీహిల్స్ సీటు కోసం కాంగ్రెస్‌లో ఇప్పటికే స్దానిక నేత నవీన్ యాదవ్ పోటీపడుతుంటే, తాజాగా తెరపైకి మాజీ ఎంపీ, పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ అంజన్ కుమార్ యాదవ్ నేను సైతం అంటూ పోటీలోకి దూసుకొచ్చారు. వీరిద్దరికీ తోడు గౌడ సామాజికవర్గం నుంచి మురళీ గౌడ్ పోటీపడుతున్నారు. జూబ్లీహిల్స్ నియోజవర్గంలో మొత్తం ఓటర్లు 3,92,669 మంది ఉండగా వారిలో యాదవులు, మున్నూరు కాపు, పద్మశాలి, గౌడ ఇలా మొత్తంగా 11 బిసి ఉపకులాల ఓట్లన్నీ కలిపి 1,41,726 మంది ఓటర్లున్నారు. ఈ మొత్తం ఉపకులాల్లో అధికంగా



మున్నూరు కాపుల ఓట్లు 20,803 మంది ఉండగా, ఎమ్మెల్యే సీటు కోసం ప్రధాన పోటీలో ఉన్న అభ్యర్థులు మాత్రం యాదవ సామాజిక వర్గానికి చెందిన వారు కావడం ఇక్కడ ప్రధాన ట్విస్ట్ గా చెప్పవచ్చు. మున్నూరు కాపుల నుంచి దానం నాగేందర్ పేరు మొదట్లో వినిపించినప్పటికీ, పార్టీ ఫిరాయింపు చిక్కుల్లో ఉన్న దానం జూబ్లీహిల్స్ వైపు చూసే అవకాశాలు దాదాపు లేనట్టే. ఈ నియోజవర్గంలో బిసి ఓటర్లలో యాదవ సమాజిక వర్గం ఓట్లు 15వేలకుపైగా ఉంటాయి. కానీ ఇతర కులాలో జనాకార్షక నేతలు లేకపోవడంతో బిసిలో ఈసారి సీటు యాదవ సామాజిక వర్గాన్ని వరించే అవకాశాలు ఎక్కువగా ఉన్నట్లు పొలిటికల్ టాక్ నడుస్తోంది. కమ్మ, రెడ్డి, ఆంధ్రా కాపు, వెలమ ఇలా వివిధ ఓసీ ఉప కులాలతో కలిపి జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ఓసీ ఓటర్లు మొత్తం 67,480 మంది ఉన్నారు. సిట్టింగ్ ఎమ్మెల్యే దివంగత మాగంటి గోపీనాథ్ సైతం ఓసీ సామాజిక వర్గానికి చెందిన నేత, ఈయన మూడుసార్లు ఇదే నియోజకవర్గం నుంచి గెలుపొందారు. అంతకు ముందు ఈ నియోజకవర్గం నుంచి గెలిచిన విష్ణువర్ధన్ రెడ్డి సైతం ఓసీ సామాజిక వర్గానికి చెందిన వాడే కావడంతో వరుసగా నాలుగు సార్లు ఈ నియోజవర్గం నుంచి ఓసీ అభ్యర్థి ఎమ్మెల్యేగా గెలుపొందారు. తాజాగా అధికార కాంగ్రెస్ పార్టీ బిసి అభ్యర్దిని పోటీలోకి దించడంతో బిసి వర్సెస్ ఓసీ కులాల మధ్య గట్టి పోటీ ఉండే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. బిసిల తరువాత ఇక్కడ ముస్లిం మైనార్టీ ఓట్లు 96,546మందితో రెండో స్థానంలో ఉన్నప్పటికీ ఈసారి బరిలో ఓసీ అభ్యర్థి పేరు తెరపైకి రాకపోవడంతో మైనార్టీ ఓటర్లే అభ్యర్థుల గెలుపోటములు డిసైడ్ చేసే ఫ్యాక్టర్ గా చెప్పవచ్చు. బిజెపి సైతం తామేం తక్కువ కాదంటూ జూబ్లీహిల్స్ సీటు సొంతం చేసుకునేందుకు విశ్వప్రయత్నాలు చేస్తోంది. అభ్యర్థి ఎవరు అనేది ఓ క్లారిటీ రానప్పటికీ బిజెపి మాత్రం మా లెక్కలు మాకున్నాయంటూ దూసుకుపోతోంది. ఇలా సింపథీ వర్కవుట్ అవుతుందనే ఆశతో బిఆర్ఎస్ ఉంటే, బిసి నినాదం గెలుపు తెచ్చిపెడుతుందనే ధీమాతో కాంగ్రెస్ ఉంది. ఈ నేపధ్యంలో రెండు దశాబ్ధాల తరువాత జూబ్లీహిల్స్ నియోజవకర్గంలో బిసి వర్సెస్ ఓసీ కులాల మధ్య హోరాహోరీ పోరు రసవత్తరంగా మారింది.

## చట్టం ప్రకారమే బీసీ రిజర్వేషన్లపై ముందుకెళ్లాలి



చట్టం ప్రకారమే బీసీ రిజర్వేషన్లపై ముందుకెళ్లాలని తెలంగాణ ప్రభుత్వానికి హైకోర్టు సూచించింది. బీసీ రిజర్వేషన్ల జీవోపై దాఖలైన పిటిషన్‌పై హైకోర్టు శనివారం విచారించింది. రిజర్వేషన్ల జీవోను కొట్టివేయాలని మాధవరెడ్డి పిటిషన్ వేసిన విషయం తెలిసిందే. పిటిషన్‌పై జస్టిస్ అభినందన్, జస్టిస్ విజయ్‌సేన్‌రెడ్డి ధర్మాసనం విచారణ చేపట్టింది. బీసీలకు 42శాతం రిజర్వేషన్ల జీవోను సవాల్ చేస్తూ పిటిషన్ వేసిన మాధవరెడ్డి.. బీసీ రిజర్వేషన్లను 27శాతం నుంచి 42శాతానికి పెంచారని ఆరోపించారు. మొత్తం రిజర్వేషన్ల పరిమితి 60శాతం దాటిందని.. రాజ్యాంగంలో 50శాతం రిజర్వేషన్లు దాటకూడదనే నిబంధన ఉందని పిటిషనర్ ప్రస్తావించారు. ఈ సందర్భంగా బీసీ రిజర్వేషన్ల జీవోను గెజిట్ చేశారా? అని కోర్టు ప్రశ్నించింది. హైకోర్టు ప్రశ్నకు స్పష్టమైన సమాధానాన్ని పిటిషనర్ తరపు న్యాయవాది ఇవ్వలేదు. దాంతో గెజిట్ చేయకముందే హైకోర్టును ఎందుకు ఆశ్రయించారని కోర్టు ప్రశ్నించింది. బీసీల రిజర్వేషన్ల జీవో గెజిట్ కాకపోవచ్చని హైకోర్టుకు తెలిపిన ఏజీ సుదర్శన్‌రెడ్డి. పంచాయతీరాజ్ చట్టం ప్రకారం రిజర్వేషన్లు 50శాతం మాత్రమే ఉండాలని పిటిషనర్ తరపు న్యాయవాది తెలిపారు. నూతన జీవో వల్ల రిజర్వేషన్ పరిమితి 67శాతానికి చేరిందని.. బీసీ రిజర్వేషన్లు 35శాతం పెంచుతూ 2018లో జీవో ఇచ్చారన్నారు. 2018లో ఇచ్చిన జీవోను హైకోర్టు డివిజన్ బెంచ్ కొట్టివేసిందని తెలుపగా.. తమిళనాడులో రిజర్వేషన్లు 69శాతానికి పెంచారు కదా? అని హైకోర్టు ప్రశ్నించింది. తొమ్మిదో షెడ్యూల్‌లో పెట్టి రిజర్వేషన్ పెంచారని చెప్పిన పిటిషన్ తరఫున న్యాయవాది కోర్టుకు తెలిపారు. ప్రస్తుతం అది సుప్రీంకోర్టులో విచారణలో ఉందని పిటిషనర్ తెలిపారు. పంచాయతీరాజ్ చట్టంలోని 285ఏ ని సవరిస్తూ అసెంబ్లీలో తీర్మానం చేశారని.. అసెంబ్లీ తీర్మానం ప్రస్తుతం గవర్నర్ వద్ద పెండింగ్‌లో ఉందన్నారు. స్థానిక ఎన్నికలపై అక్టోబర్ 6 వరకు ఎన్నికల నోటిఫికేషన్ ఇవ్వకుండా ఉంటారా అని ఎస్ఈసీ తరపు న్యాయవాదిని హైకోర్టు ప్రశ్నించింది. ప్రభుత్వం సమాధానం చెప్పేందుకు సమయం కోరారు. బీసీల రిజర్వేషన్లపై చట్ట ప్రకారమే ముందుకెళ్లాలని.. ఈ మేరకు విచారణ అక్టోబర్ 8వ తేదీకి డివిజన్ బెంచ్ వాయిదా వేసింది. ఎన్నికల నోటిఫికేషన్ ఇచ్చినా మెరిట్ ఆధారంగా పిటిషన్‌ను విచారిస్తామని కోర్టు స్పష్టం చేసింది.

## ప్రజాస్వామ్యంలో పవర్ ఆఫ్ ఓటుకి దెబ్బ తగులుతోంది

హైదరాబాద్ : ఓటు చోరీతోనే ప్రధానమంత్రి నరేంద్రమోదీ మూడోసారి అధికారంలోకి వచ్చారని టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ ఆరోపించారు. ఓటు చోరీ జరిగిందని ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ బయటపెట్టారని చెప్పుకొచ్చారు. ఓటు చోరీతో ప్రజాస్వామ్య విలువలను, రాజ్యాంగాన్ని తుంగలో తొక్కారని విమర్శించారు. ఏఐసీసీ ఆదేశాల మేరకు ఓటు చోరీ విషయంలో ప్రతి గ్రామంలో వందకు పైగా సంతకాలను సేకరిస్తున్నామని తెలిపారు. ఓటు చోరీ జరిగిందని నమ్ముతూ తాను సంతకం పెడుతున్నానని పేర్కొన్నారు మహేష్ కుమార్ గౌడ్. ప్రతి గ్రామంలో కనీసం వందకి తగ్గకుండా సంతకాలను టీపీసీసీ చేపడుతుందని తెలిపారు. ఓట్ చోరీకి బీజేపీ పాల్పడిందని ఆరోపించారు. ఇవాళ(శనివారం) గాంధీభవన్‌లో మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడారు. ఓటు చోరీతోనే తెలంగాణలో బీజేపీ 8 మంది పార్లమెంట్ సభ్యులు గెలిచారని తాను పాదయాత్రలో చెప్పానని అన్నారు. ఓటు చోరీపై కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ ఇప్పటివరకూ ఎందుకు స్పందించ లేదని ప్రశ్నల వర్షం కురిపించారు. ఎంపీ ఈటల రాజేందర్ మూడు లక్షల ఓట్ల గెలుపు వెనుక ఓటు చోరీ ఉందని ఆరోపించారు. ఓటు చోరీతో ప్రజాస్వామ్యానికి విఘాతమని చెప్పుకొచ్చారు మహేష్ కుమార్ గౌడ్. ఓటు చోరీపై ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ సంధించిన ప్రశ్నలకు మోదీ ప్రభుత్వం జవాబు చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యంలో పవర్ ఆఫ్ ఓటుకి దెబ్బ తగులుతోందని చెప్పుకొచ్చారు. దేశంలో 80 శాతం మంది ప్రజలు ఓటు చోరీ జరిగిందని నమ్ముతున్నారని తెలిపారు. యూత్ కాంగ్రెస్ నాయకులు ఓటు చోరీపై విస్తృతంగా అవగాహన కల్పించాలని సూచించారు. ఓటు చోరీ అంశాన్ని సీరియస్‌గా తీసుకోవాలని పేర్కొన్నారు. ఓటు చోరీని అరికట్టాలని కోరారు. ఓటు చోరీ సంతకాల సేకరణలో జర్నలిస్టులు, మేధావులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. బిహార్‌లో మూకుమ్మడిగా ఓట్లను తొలగించారని మహేష్ కుమార్ గౌడ్ ధ్వజమెత్తారు.

## ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్ల విచారణ షెడ్యూల్ విడుదల

-మొదటిపేజీ తరువాయి

3 గంటలకు బండ్ల కృష్ణమోహన్ విచారణకు హాజరుకానున్నారు. అక్టోబర్ 1న మరోసారి విచారణ కొనసాగనుంది. కాగా, పార్టీ ఫిరాయింపు ఆరోపణలు ఎదుర్కొంటున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, కాలె యాదయ్య, అరికెపూడి గాంధీ, ప్రకాశ్‌గౌడ్‌లు నిన్న (శుక్రవారం) రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను కలిశారు. మధ్యాహ్నం అసెంబ్లీలోని స్పీకర్ చాంబర్‌లో శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు సమక్షంలో ఒక్కో ఎమ్మెల్యే స్పీకర్‌ను కలవడం ప్రాధాన్యత సంతరించుకుంది. స్పీకర్ ఇచ్చిన నోటీసులకు సమాధానమిచ్చేందుకు ఈ నెల 30వ తేదీ వరకు గడువు ఇవ్వాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్పీకర్‌ను కోరినట్టు సమాచారం. అయితే, ఎమ్మెల్యేలకు ఇచ్చిన నోటీసులపై ఈ నెల 29వ తేదీ నుంచి స్పీకర్ ప్రసాద్‌కుమార్ ప్రత్యక్ష విచారణకు ఇవాళ షెడ్యూల్ విడుదలైంది.

## తెలుగు రాష్ట్రాల్లో వానలే..వానలు

హైదరాబాద్ : బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వాయుగుండంగా మారింది.. ప్రస్తుతం వాయుగుండం.. వాయువ్య, పశ్చిమమధ్య బంగాళాఖాతంలో దక్షిణ ఒడిశా–ఉత్తరాంధ్ర తీరాల్లో కొనసాగుతోంది.. గడిచిన 6 గంటల్లో, గంటకు 10కిమీ వేగంతో కదిలిన వాయుగుండం.. ప్రస్తుతానికి పూరికి 60 కి.మీ. గోపాల్‌పూర్(ఒడిశా)కి 70కి.మీ.,కళింగపట్నం(ఏపీ)కి 180 కి.మీ దూరంలో కేంద్రీకృతం అయింది.. మరికాసేపట్లో వాయుగుండం.. గోపాల్‌పూర్‌కు దగ్గరగా దక్షిణ ఒడిశా –ఉత్తరాంధ్ర తీరాలలో దాటనుంది. దీనికి తోడు తెలంగాణ ఉత్తర అంతర్గత కర్ణాటక మీదుగా దక్షిణ మహారాష్ట్ర వరకు సగటు సముద్ర మట్టం నుండి 7.6 కి మీ మధ్యలో ద్రోణి కొనసాగుతోంది.. వాయుగుండం, ద్రోణి ప్రభావంతో తెలుగు రాష్ట్రాల్లో భారీ.. నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించింది. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణకు అలర్ట్ జారీ చేసిందివాయుగుండం, ద్రోణి ప్రభావంతో శనివారం, ఆదివారం తెలంగాణలోని అన్ని జిల్లాలలో ఉరుములు, మెరుపులతో మోస్తారు నుండి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఈ రోజు తెలంగాణలోని హనుమకొండ, జనగాం, జోగులాంబ గద్వాల, కామారెడ్డి, మహబూబాబాద్, మహబూబ్ నగర్, మెదక్, నాగర్ కర్నూల్, నారాయణపేట, నిజామాబాద్, నిర్మల్, సంగారెడ్డి, సిద్దిపేట, వికారాబాద్, వనపర్తి, వరంగల్, యాదాద్రి భువనగిరి జిల్లాలలో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది.. ఈ మేరకు ఎల్లో అలర్ట్ జారీ చేసిందిఆదిలాబాద్, భద్రాద్రి కొత్తగూడెం, హైదరాబాద్, జగిత్యాల, జయశంకర్ భూపాలపల్లి, కరీంనగర్, ఖమ్మం, కొమరం భీమ్, మంచిర్యాల, మేడ్చల్ మల్కాజ్‌గిరి, ములుగు, నల్లగొండ, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల, సంగారెడ్డి, సూర్యాపేట జిల్లాలలో అక్కడక్కడ మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉంది..

## సంపాదకీయం

# కూలుతున్న హిమాలయాలు


కొండచరియలు విరిగిపడటం, ఉధృతమైన వరదల రూపంలో హిమాలయాలు మనతో ఎప్పటికప్పుడు మాట్లాడుతూనే ఉన్నాయి. ఇవన్నీ దేవుని చర్యలు కావని శాస్త్ర విజ్ఞానం మనకి చెబుతూనే ఉంది. దీనికి కారణం పర్యావరణ విధ్వంసం, కార్పొరేట్ దురాశ, రాజకీయ నిర్లక్ష్యమే! హిమాలయాలు ప్రమాదంలో ఉన్నాయి.ఇటీవలి ఘటనలు పంజాబ్‌లో వరదలు, జమ్ముకాశ్మీర్‌లో హఠాత్తుగా కురిసిన కుండపోత వానలు ఉత్తరాఖండ్‌లో బురదమేట వేయడంతో గ్రామాలకు గ్రామాలు తుడిచిపెట్టుకు పోవడం, ఒకప్పుడు తాత్కాలిక ప్రకృతి వైపరీత్యాలుగా పరిగణించబడేవి. కాని, నేడు నిరంతర పరిణామాలైపోయాయి. ఒక్కరాత్రి కురిసిన కుండపోత వాన శతాబ్దాల మానవ నివాసాల్ని తుడిచిపెట్టేయడం ఒక భయానక, సాధారణ ఘటనగా మారిపోయింది. ఇదంతా ఒక క్రూరమైన పరిస్థితికి దారితీస్తుంది. ముందు మీడియా వాలిపోతుంది. జరిగిన దుర్ఘటనను, దాని ఫొటోలను, అక్కడి బీభత్సాన్ని ప్రపంచానికి వెదజల్లుతుంది. రాజకీయ నాయకులు సంతాప సందేశాల్ని వెళ్లగక్కుతారు. ”వీరోచిత”మైన తాత్కాలిక ఉపశమన చర్యలు ప్రకటిస్తారు. కెమేరాలు అవతలికి పోగానే చేసిన వాగ్దానాలు గాల్లో కలిసిపోతాయి. మరో ఉపద్రవం వచ్చేంతవరకు చెవులు చిల్లులు పడేంత నిశ్శబ్దం అలుము కుంటుంది. పొంచి వున్న అసలు జబ్బును కాక రోగ లక్షణాలకు గోశాయి చిట్కాలు వేయటం మన పాలకులకు అలవాటైపోయిన విద్య. ఇటీవలి దుర్ఘటన ఒక సంక్షోభం. అది అర్థం కావాలంటే పైపైన చూస్తే చాలదు. లోతుల్లో కెళ్లి పరిశీలించాలి. పాలకులు చెప్పే అభివృద్ధి నమూనా ఎంతటి బోలైందో నిష్ణాతులైన శాస్త్రవేత్తలు ఏమి చెప్తున్నారో వినాలి. ఉత్తరాఖండ్‌కు చెందిన భూగర్భ శాస్త్రవేత్త డాక్టర్ ఎస్.పి.సతి ”ప్రస్తుత ప్రమాదకర వర్షాలకు కారణం ఒక అరుదైన ప్రమాదకర వాతావరణ మార్పుల ‘కాక్ టెయిల్’ అంటారు” ఉత్తర భారతదేశంలో వర్షాలు ఏడాదిలో రెండు పద్ధతుల్లో పడ తాయట. ఒకటి నైరుతి రుతుపవనాలు. రెండు పశ్చిమానున్న కల్లోల పరిస్థితివల్ల. రెండవది చలికాలంలో రాగా, మొదటిది ఎండాకాలంలో వస్తుంది. ఏమైనా, కొన్ని సందర్భాల్లో నైరుతీ వర్ష రుతువు జూన్ నుండీ సెప్టెంబరు మధ్య ఎండాకాలంలో హిమాలయ పర్వత ప్రాంతాల్లో చురుగ్గా ఉంటోంది. పడమటి కల్లోల పరిస్థితులు కూడా ఇదే సమయంలో అదనంగా, అరేబియా సముద్రంలో ఏర్పడిన అల్పపీడన పరిస్థితులు విపరీతమైన తేమతో కలిసి హిమాలయాలవైపు కదుల్తాయి. ఇది మూడురకాల తేమ సంగమించే పరిస్థితుల్ని సృష్టిస్తున్నాయి. ఇది పశ్చిమ హిమాలయాల్లోనూ, ఒకింత మధ్య హిమా లయాల్లోనూ విపరీత వర్షపాతానికి కారణమవుతున్నది. ఇది వారం దాకా కొనసాగుతోంది. 2013లో కేదార్‌నాథ్‌లో వచ్చిన వరదల ఉపద్రవానికి కారణమైంది. నేటి పరిస్థితికీ అదే కారణం. అల్పపీడన ద్రోణి ఉత్తరాఖాండ్, హిమాచల్‌ప్రదేశ్‌లోని కొన్ని ప్రాంతాలపై కేంద్రీకరించి ఉండింది. దీనివల్ల తూర్పునున్న కాళీనది నుండి సట్లెజ్ వరకు 16, 17 నదులకు ఏకకాలంలో వరదలొచ్చాయి. ఇటీవలి వరకు ఈ అల్పపీడన ద్రోణి పశ్చిమ హిమాలయాలపై నుంది. కాశ్మీర్ నుండి ఉత్తరాఖాండ్ వరకు ప్రతి నది ప్రమాద సూచికకు దగ్గరిగా లేదా దాటి ప్రవహిస్తున్నాయి. ఈ కాలంలో మైదాన ప్రాంతంలో విస్తృతంగా వరదలొస్తున్నాయి. ఈ వరదలకు కారణం పర్యావరణ మార్పులేననేది స్పష్టం. పైగా వర్షాకాలంలో పూర్తి మార్పులు సంభవిస్తున్నాయి. ఈ పరిస్థితి గతంలో అరుదుగా చూసేవారం. నేడు హిమాలయ పర్యావరణ వ్యవస్థ పెళు సు(ఫ్రైజైల్)గా తయారైంది. వాతావరణ పరిస్థితులు భారీవానలకు కారణమైతే, మానవ చేష్టలు ఈ వాతావరణ మార్పులను మానవ కారక మహావిపత్తుగా మార్చాయి. ఇది ప్రకృతి కారక సంక్షోభంకాదు. ఇది ప్రాధాన్యతల వల్ల ఏర్పడిన సంక్షోభం. మనం ఎలా అభివృద్ధి చెందాలో, ఎవరికోసం అభివృద్ధి చెందాలో నియంత్రించకపోతే మన నిర్లక్ష్యాన్ని హిమాలయాలు గుర్తుచేస్తూనే ఉంటాయి. హిమాలయాల వయసు తక్కువ. భూమి పలకల కదలికల (టెక్టానిక్ మూవ్‌మెంట్) వల్ల ఏర్పడ్డాయి. అందుకే భారీ నిర్మాణాలు ఇక్కడ జరుగరాదు. చాలా ఆచితూచి నిర్మాణాలు జరపాలి. నేడు దీనికి భిన్నంగా జరుగు తోంది. అది ప్రమాదకరమైంది. అడవుల విధ్వంసం, భారీ ప్రాజెక్టుల కోసం జరిగే బ్లాస్టింగులు, నదీ గర్భంలో జరిగే ఇసుక తవ్వకాలు, నిలకడలేని చోట జరిగే నిర్మాణాలు ఇప్పటికే పెళుసైన హిమాలయాల్ని మరింత ప్రమాదంలోకి నెడుతున్నాయి. ఎంతవరకూ మానవ కార్యకలాపాలు అనుమతించగలవో హిమాలయాలకు ఒక లెక్కుంది. కాని విపరీతమైన నిర్మాణాలు, ప్రణాళికలేని టూరిజం, అన్ని వాతావరణాలకు (ఆల్ వెదర్) సరిపోయే రోడ్ల పేర నిర్మించిన చార్‌ధామ్ రోడ్డు వంటివి ఈ లెక్కను దాటుతున్నాయి. ఇవన్నీ ఈ ప్రాంతాన్ని మరింత దుర్బలంగా తయారు చేస్తున్నాయి. మనం వెంటనే కదలకపోతే పర్యావరణం మళ్లీ మార్చ వీలులేని స్థితికి నెట్టబడుతుంది. దానివల్ల మైదాన ప్రాంత ప్రజలతో సహా కోట్లాది ప్రజల జీవితాలు ప్రమాదంలో పడతాయి. గత కొద్ది దశాబ్దాలుగా హిమాలయాల కథ ఈ ప్రమాదకర పరిణామంలో ఉంది. నదుల వెంట నిర్మించిన రోడ్లు పథకంలేని పట్టణీకరణకు గుర్తుగా మిగి లాయి. వరదలు వచ్చే ప్రాంతంలో పుట్టుకొచ్చిన పట్టణాలు, అస్థిరమైన పర్వత సానువుల్లో బహుళ అంతస్తుల భవనాలు, హోటళ్లు, పాఠశాలలు వంటి నిరంతర ఆర్థిక కార్యకలాపాలు నిర్వ హిస్తున్నారు. వీటికి ఎటువంటి భూగర్భ అంచనాలు గాని, నియంత్రణలు గానీ లేవు. ఉదాహరణకు ‘ధరాలీ’నే తీసు కుందాం. అది కొంత ఎత్తులోనే ఉంది. కాని కొట్టుకొచ్చిన ఒండ్రు, మట్టిపై నిర్మించిన మరో గ్రామం ధ్వంస మైపోయింది. దానికి బాధ్యులెవరు? అక్కడ నిర్మాణానికి అనుమతించిన ప్రభు త్వమా? ప్రమాదం ఉంటుందని తెలిసినా ఇండ్లు నిర్మించుకున్న ప్రజలా? బతుకు దెరువుకు అంతకంటే మార్గంలేని పరిస్థితులా? నిజానికి మనందరిదీ సమిష్టి బాధ్యతే! ముందే స్క్రిప్ట్ అంతా తెలిసినా మనం నిర్లక్ష్యం చేశాం. హిమాచల్‌లోని ఛిర్‌గావ్‌నే తీసుకుందాం. 1997లో మేఘ విస్ఫోటనం 200 మందిని బలిగొంది. దానికి ఆనాడు ప్రకృతిని నిందించారందరూ! కానీ, అది మానవ తప్పిదం. నిర్లక్ష్య నిర్ణయాలు, కార్పొరేట్ల పేరాశతో అస్థిరమైన అభివృద్ధి నమూనా పర్వతాన్ని పెళుసుగా తయారుచేసింది. స్థానిక ప్రజలకు తెలిసిన విషయాలుగాక అశాస్త్రీయ ప్లానింగ్ ఫలితమిది. 28 ఏండ్ల తర్వాత అదే ఛిర్‌గావ్ నేడు మరింత చిక్కటి జనసాంద్రతతో ఉంది. నాడు తుడిచి పెట్టుకుపోయిన ప్రాంతంలోనే నేడు బస్టాండ్, ఇతర భవనాలు నిర్మించారు. అడవుల్ని రక్షించాలని, భవనాల నిర్మాణాలు నియంత్రించాలనే శాస్త్రవేత్తల హెచ్చరికలు పట్టించుకునే నాథుడే లేడు. ఎందుకంటే రాజకీయులకు పర్యావరణ పరిరక్షణకన్నా, కార్పొరేట్లు, బిల్డర్ల లాభాలే ముఖ్యం. వారి దృష్టిలో నదులు, అడవులు, రియల్ ఎస్టేట్ నిర్మాణానికి పనికొచ్చే సాధనాలు. ఉపద్రవం జరిగిన తర్వాత బుల్‌డోజర్లు, హెలికాప్టర్లు వస్తాయి. అసలు జరుగకుండా చూసే ప్లానింగ్, స్లోప్ మ్యాపింగ్, మొత్తం సమా జాన్ని సన్నద్ధం చేసుకోవడం లాంటి వాటికి నిధుల లేమి వెంటాడుతోంది. రాజకీయ సంకల్పం అసలు కనపడడంలేదు. దీనికి పరిష్కారం కనుగొనడమంటే అభివృద్ధిని అడ్డుకోవడం కాదు. మనం కోరుకునే అభివృద్ధి ఏ విధమైంది? అది ఎవరికి లబ్ధిచేకూర్చాలి? ఇవి కీలక ప్రశ్నలు. చర్చ దీన్నుండి పక్కదారి పట్టకూడదు. అసలు స్థానిక ప్రజల కేంద్రంగా ప్లానింగ్ జరగాలి. వారి సాంప్రదాయబద్ధమైన విజ్ఞానాన్ని ఆధునిక శాస్త్ర విజ్ఞానంతో సమ్మిళితం చేసి ఆచరణాత్మకమైన పరిష్కారాలు కనుగొనాలి. ఇదంతా జరగాలంటే నిర్ణయాలు కింది స్థాయి ప్రజా సమూహాలు, శాస్త్రవేత్తలు, పౌర సమాజ బృందాలు కలిసి పనిచేసే ఏర్పాట్లుండాలి. అపుడు ప్రమాదాన్ని పసిగట్టగలుగుతారు. సుస్థిరాభివృద్ధికి ప్రణాళికలు రచించి అటు ప్రజల్ని, ఇటు పర్యావరణాన్ని కాపాడగలుగుతారు. అభివృద్ధి అనేది పైనుండి కిందికి రుద్దేదికాదు. ప్రజలతో, స్థానిక వాస్తవాలతో సంబంధం లేకుండా ఉండరాదు.కొండచరియలు విరిగి పడటం, ఉధృతమైన వరదల రూపంలో హిమాలయాలు మనతో మాట్లాడుతూనే ఉన్నాయి. ఇవన్నీ దేవుడి చర్యలు కాదని శాస్త్రవిజ్ఞానం చెప్తూనే ఉంది. వాతావరణ విధ్వంసం, రాజకీయ నిర్లక్ష్యం, కార్పొరేట్ దురాశవల్లనే ఈ పరిస్థితి దాపురించింది.

# సాంస్కృతిక పునరుజ్జీవానికి పునాది



తెలంగాణలో విద్యావైజ్ఞానిక రంగాల అభివృద్ధికీ, సాంస్కృతిక పునరుజ్జీవనానికీ నిరంతరం కృషి చేసిన వైతాళికుడు, ప్రసిద్ధ రచయిత, చరిత్రకారుడు ఆదిరాజు వీరభద్రరావు. తెలంగాణ ప్రాంతపు చరిత్ర, సంస్కృతిపై విశేష పరిశోధన చేసిన గొప్ప బాషా శాస్త్రవేత్త. ఆయన సంగ్రహాంధ్ర విజ్ఞానకోశ నిర్మాతగా, శాసన పరిశీలకునిగా, బాలవాఙ్మయ కర్తగా, ఉత్తమ అధ్యాప కునిగా, తెలంగాణ సాంస్కృతిక వికాస చరిత్రలో సుస్థిర స్థానం సంపాదించు కున్నారు. శ్రీ కృష్ణ దేవరాయాంధ్ర భాషా నిలయంలో గ్రంథాలయ అధికారిగా, కార్యదర్శిగా, అధ్యక్షులుగా పనిచేశారు. విజ్ఞాన చంద్రిగా గ్రంథమాల కార్యాలయ ప్రముఖులుగా, ఆంధ్ర జనసంఘ కార్యవర్గ సభ్యులుగా, లక్ష్మణరాయ పరిశోధకమండలి కార్యదర్శిగా, ఆంధ్ర సారస్వతపరిషత్తు స్థాపక సభ్యులుగా, ఆంధ్ర చంద్రికా గ్రంథమాల ప్రధాన సంపాదకులుగా, విజ్ఞానవర్ధినీ పరిషత్తు సభ్యులుగా, సంగ్రహాంధ్ర విజ్ఞానకోశ ప్రధాన సంగ్రాహ కులుగా, ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ విశిష్ట సభ్యులుగా. బహుముఖ సేవలను అందించారు. ఆదిరాజు వీరభద్రరావు (16.11.1892 – 28.9.1973) 1892 నవంబర్ 16న ఖమ్మం జిల్లా దెందుకూరులో వెంకమ్మ, లింగయ్య పంతులకు జన్మించారు. తల్లి దండ్రులు చిరుప్రాయం లోనే మరణించగా, శ్రీకృష్ణ దేవరాయాంధ్ర భాషానిలయం వ్యవ స్థాపకులైన రావిచెట్టు రంగారావు ఆదిరాజును చేరదీశారు. దాంతో హైదరా బాదులోని చాదర్‌ఘాట్ హైస్కూలులో మెట్రిక్ చదివారు. 1901లో కొత్తగా స్థాపించిన శ్రీకృష్ణ దేవరాయాంధ్ర భాషానిలయం నిర్వహణలో భాగస్వామ్యం వహించే అవకాశం వీరభద్రరావు లభించింది. శ్రీ కృష్ణ దేవరాయాంధ్ర భాషా నిలయం గ్రంథాలయానికి తొలి గ్రంథపాలకులుగా ఆదిరాజు వీరభద్రరావు నియమితులైనారు. విఖ్యాత పరిశోధకులు కొమర్రాజు వెంకటలక్ష్మణ రావు హైదరా బాదులో 1905లో విజ్ఞాన చంద్రికా గ్రంథమాలను స్థాపించారు. ఆదిరాజు దానిలో సహాయకునిగా చేరారు. స్థానిక అననుకూల పరిస్థితుల వల్ల కొమర్రాజు విజ్ఞాన చంద్రికా గ్రంథమాలను 1908లో బ్రిటీషాంధ్ర రాజధాని మద్రాసు (నేటిచెన్నై)లు తరలించిన తరుణంలో, లక్ష్మణరావు విజ్ఞప్తి మేరకు వీరభద్రరావు కూడా మండలిలో పనిచేయటానికి మద్రాసు వెళ్ళారు. 1914 లో విజ్ఞాన చంద్రికా గ్రంథమాల హైదరాబాదుకు మారడంతో ఆదిరాజు వారు తిరిగి హైదరాబాదుకు చేరుకున్నారు. 1914లో హైదరాబాదుకు తిరిగివచ్చి మహబూబ్ కళాశాలలో తెలుగు ఆచార్యునిగా నియమితుడయ్యారు. ఆ తరువాత ఛాదర్‌ఘాట్ ఉన్నత పాఠశాలలోనూ, నారాయణ గూడలోని బాలికోన్నత పాఠశాలలోనూ తెలుగు పండితులుగా పనిచేశారు. మర్రి చెన్నారెడ్డి ఇతని శిష్యులలో ప్రముఖుడు. 1914 నుండి 1921 దాకా చాదర్‌ఘాట్ హైస్కూలులో ఆతర్వాత 1949 నుండి 1953 దాక నారాయణ గూడా బాలికోన్నత పాఠశాలలో పనిచేశారు. ఆ తర్వాత సంగ్రహాంధ్ర విజ్ఞాన కోశానికి ప్రధాన సంగ్రాహకులుగా వ్యవహరించారు. 1921లో తెలంగాణ సాహితీ సాంస్కృతిక వికాసానికై ఆంధ్ర పరిశోధక మండలి స్థాపించి నప్పుడు దానికి కార్యదర్శిగా ఆదిరాజు పనిచేశారు. ఆ సంస్థ తెలంగాణ లోని పలు చారిత్రక ప్రదేశాలు, శిలా శాసనాలు, తాళపత్ర గ్రంథాలు సేకరించి “తెలంగాణ శాసనాలు” పేరిట పెద్ద గ్రంథాన్ని ప్రచురించుటలో ఆదిరాజు కృషి అసమానమైనది. ఆదిరాజుకు బాగా పేరు తెచ్చిన గ్రంథాల్లో ప్రాచీనాంధ్ర నగరములు , మన తెలంగాణా అనేవి ప్రధానమైనవి. అలంపురం, ఆనెగొంది, కళ్యాణి, కొండాపురం, కొలనుపాక, గోలకొండ,పానుగల్లు, ప్రతిష్ఠానం, బోనగిరి, రాచకొండ, వరంగల్లు, వేల్పుగొండ అనే ప్రసిద్ధ నగరాలకు సంబంధించిన పూర్వరాజుల, రాణుల, మంత్రుల, శిల్పుల, గాయకుల, కవుల జీవిత చారిత్రక విశేషాలతో పాటు భౌగోళిక, సాంఘిక ఆర్థిక మత విషయాలను, ఆ పట్టణాల పతన హేతువులను నిష్పక్షపాతంగా వివేచించి ఎన్నో అపూర్వ విషయాలను వెలుగులోనికి తెచ్చారు. నాణెములను గురించి, చరిత్ర పునర్నిర్మాణంలో వాటి పాత్ర గురించి వివరిస్తూ భారతదేశంలో అతి ప్రాచీన నాణేలు తొలిసారిగా తెలంగాణ ప్రాంతమైన కరీంనగర్ లో దొరికాయని, నాణేలు ముద్రించే టంకసాలలు సైతం తెలంగాణలో ఉండేవని ఒకటి కొండాపూర్‌లో, రెండవది కోయిలకొండలో ఉండేదని చారిత్ర కాధారాలతో నిరూపించారు. ఆదిరాజు ఆనాడు పేర్కొన్న కొన్ని తాళపత్రగ్రంథాలు – శ్రీకృష్ణ శతానందీయం, తాలాంక నందినీ పరిణయం, దశరథరాజ నందినీ పరిణయం లాంటి కావ్యాలు పండిత పరిష్కృతాలయి వెలుగులోకి వచ్చాయి. తెలంగాణకు సంబంధించిన విభిన్న అంశాలను సత్య దృష్టితో పరిశీలిస్తూ వెలువరించిన గ్రంథం “మన తెలంగాణం”. ఆదిరాజు వారికి బాగా పేరు తెచ్చిన మరో గ్రంథం “షితాబుఖాన్ లేక సీతాపతిరాజు” చరిత్ర. 68 గ్రీకు పురాణ దేవతలకు సంబంధించిన కథలను, హిందూ దేవతలతో పోల్చి బాలురకీ అర్థమయ్యే రీతిలో సులభ వ్యావహారిక శైలిలో “గ్రీకు పురాణ కథలు” పేరుతో ప్రచురించారు. విద్యార్థుల కోసం రఘునాథ నాయకుడు, మార్కోపోలో, మీరాబాయి, శ్రీహర్షుల సంక్షిప్త జీవిత చరిత్రలు ప్రచురించారు. జానపద సాహిత్యం, గ్రామనామాలు, వ్యక్తి చరిత్రలు, శాసనాలు, చరిత్రలు, దర్శనీయ స్థలాలు, సంస్కృతి సంబంధాలు, ఆచార వ్యవహారాలు, సామెతల జాతీయాల వివరణ, మహబూబునగర్, మెదక్, నల్లగొండ లాంటి వివిధ జిల్లాల స్వరూప స్వభావాల గురించిన వ్యాసాలు, వంటి ఎన్నో పరిశోధనాత్మక విశ్లేషణలు చేసారు. దక్కన్ రేడియోలో మొదటి సారి తెలుగులో ప్రసంగించిన వ్యక్తి ఆదిరాజు కావడం విశేషం. దాదాపు నూట యాభై రేడియో ప్రసంగాలు చేశారు. హైదరా బాదులో ఆ కాలంలో వెలసిన ప్రతీ సాహిత్య సాంస్కృతిక సంస్థకు వెన్నుదన్నుగా నిలిచిన ఆదిరాజు 1973 సెప్టెంబర్ 28న ఈ లోకాన్ని వదిలి వెళ్లారు.

# రేబిస్‌పట్ల ప్రజల అపోహాలు



పూర్తిగా నివారించదగిన రేబిస్ వ్యాధి పట్ల సంపూర్ణ అవగా హన కల్పించడం, తీసుకోవలసిన తగు జాగ్రత్తలను వివరిం చడం, కుక్క కాటు పట్ల అపోహలను రూపుమాపడానికి 2007 నుంచి ప్రతి ఏట సెప్టెంబర్ 28 రోజు “ప్రపంచ రేబిస్ దినం (వరల్డ్ రేబిస్ డే)” పాటించడం ఆనవాయితీగా మారింది. రేబిస్ టీకాలను రూపొందించిన ప్రముఖ కెమిస్ట్, మైక్రోబయాలజిస్ట్ “లూయిస్ పాశ్చర్” వర్థంతి సందర్భంగా ఈ వేదికను వాడుకోవడం జరుగుతోంది. ప్రపంచ రేబిస్ దినం –2025 ఇతివృత్తంగా “అవగాహన కల్పించడం, టీకా లు వేసుకోవడం, నివారించడం” అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం నిర్వహించడం జరుగుతోంది. జంతువులు, మానవు లకు రేబిస్ సోకకుండా సురక్ష చటీకాలు అందుబాటులో ఉన్నందున రేబిస్ వ్యాధి కట్టడి సులభసాధ్యం అవుతున్నది. రేబిస్ వ్యాధి సోకినపుడు మెదడుతో పాటు కేంద్ర నాడీమం డల వ్యవస్థలు ప్రభావితం అవుతాయి. రేబిస్ వైరస్ సోకినపుడు వచ్చే రేబిస్ వ్యాధి పట్ల ప్రజల్లో అపోహలు, తప్పుడు సమాచారాలు, అవాస్తవ భ్రమలు, దురభిప్రాయాలు, అవగాహన లేమి కారణాలతో తమ ప్రాణాలను సహితం కోల్పోవడం చూస్తున్నాం. రేబిస్ వ్యాధికి కారణమైన జంతువులకు, ముఖ్యంగా కుక్కలకు రేబిస్ టీకాలు వేసిన యెడల ఈ వ్యాధి నిరోధించబడుతుంది. రేబిస్ వ్యాధి 99 శాతం ప్రాణాంతమే అయినా 100 శాతం నివారించదగినదే. రేబిస్ వ్యాధి కట్టడికి కుక్కలకు టీకాలు వేయించడం, వీధి కుక్కల జనాభాను నియంత్రించడం, భయాన్ని వీడి వాస్తవాలను అర్థం చేసుకోవడం జరగాలి. ఐరాస లక్ష్యాల ప్రకారం 2030 నాటికి “రేబిస్ మరణాలు లేని” లేదా “జీరో రేబిస్ మరణాలు” ప్రపంచాన్ని నిర్మించాలని ప్రణాళికలను అమలు చేస్తున్నది. రేబిస్ వైరస్ వ్యాధి కారణ మరణాల్లో 95 శాతం వరకు ఆసియా, ఆఫ్రికా దేశాల్లోనే నమోదు అవుతున్నాయి. కుక్క కాటు వేసిన వెంటనే(15 నిమిషాల్లో) ఆ ప్రాంతాన్ని నీటితో శుభ్రం చేయడం, వెంటనే రేబిస్ టీకా పూర్తి డోసులను తీసుకోవడం తప్పక జరగాలి. అశ్రద్ధ చేసినపుడు ప్రాణాంతర స్థాయి వస్తుందని తెలుసుకోవాలి. రేబిస్ వ్యాధి దాదాపు 150 దేశాల్లో నమోదు అవుతున్నది. కేవలం భారత్‌లోనే 40 శాతం రేబిస్ కేసులు బయట పడుతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా సాలీనా 59,000 మంది, భారత్‌లో 20,000 మంది రేబిస్ వ్యాధితో మరణిస్తున్నారు. రేబిస్ మరణాల్లో దాదాపు 40 శాతం ప్రజలు 15 ఏండ్ల లోపు వారే ఉండడం విచారకరం. కుక్క కాటు పట్ల అవగాహన లేని కారణంగా నిర్లక్ష్యం చేయడంతో ప్రాణాలు పోతున్నాయి. కుక్క కాటుతోనే కాకుండా పిల్లులు, గబ్బిలాలు, ముంగీసలు కాచు వేయడం లేదా గీరడం వల్ల కూడా రేబిస్ వ్యాధి రావచ్చుని గమనించాలి. రేబిస్ వ్యాధి లక్షణాల్లో జ్వరం, బలహీనత, వాంతులు, దురద, మింగడంలో ఇబ్బందులు, లాలాజలం అతిగా ఊరడం, కండరాల నొప్పులు, వణుకు, తల నొప్పి, ఉద్రేకం, గందరగోళం, మస్తిష్క లోపం, నీటిని చూస్తే భయం (హైడ్రోఫోబియా), కోమాలోకి వెళ్లడంతో మరణం లాంటివి కనిపిస్తాయి. వీధి కుక్కలు లేదా జంతువులను తాకకుండా ఉండడం, సాధు జంతువులకు టీకాలు వేయించడం, సాధు జంతువులు బయటకు వెళ్లినపుడు జాగ్రత్తగా పర్యవేక్షించడం, కాటు వేసిన లేదా గీరిన వెంటనే నీటితో శుభ్రం చేయడం, వెంటనే పూర్తి డోసుల టీకాలను తీసుకోవడం, విచిత్ర ప్రవర్తన కలిగిన కుక్కల సమాచారాన్ని అధికారులకు అందించడం విధిగా జరగడానికి ప్రతి ఒక్కరు చొరవ తీసుకోవాలి. కుక్క కాటుతో మాత్రమే రేబిస్ వస్తుందనే అవాస్తవాలను నమ్మకపోవడం, చిన్న కాటు లేదా గీరినపుడు ఏమీ కాదని నిర్లక్ష్యం చేయడం, కాటు వేసిన కొన్ని రోజుల తర్వాత వ్యాధి లక్షణాలు బయట పడతాయని తెలుసుకోవడం, రేబిస్ వైరస్ కలిగిన కుక్కల నోటిలోంచి నురగ కారడం, ఒక్కసారి రేబిస్ టీకా జీవితకాలం పని చేయదని గమనించడం, సాంప్రదాయ పద్ధతులతో రేబిస్ చికిత్సలను మానేయడం లాంటి జాగ్రత్తలు తీసుకోవడంతో ప్రాణాపాయం తప్పుతుంది. నేడు భారత వీధుల్లో దాదాపు 40 మిలియన్ల వీడేది కుక్కలు ఉన్నట్లు అంచనా. అత్యధిక సంఖ్యలో వీధి వీధిన సంచరిస్తున్న వీధి కుక్కలకు టీకాలు వేయడం కొంత కష్టమే అయినా వాటికి టీకాలు వేస్తూ, వాటి సంతానోత్పత్తిని కట్టడి చేయడం సమాంతరంగా జరగాలి. భారత ప్రభుత్వం దేశవ్యాప్త ఆసుపత్రుల్లో రేబిస్ టీకాలను అందుబాటులో ఉంచడంతో పాటు ఉచితంగా వేయడం కనీస కర్తవ్యంగా ఏర్పాటు చేయాలి.

## జ్ఞాన సంపన్నులు దివ్యాంగులు

ప్రపంచవ్యాప్తంగా సెప్టెంబర్ చివరి వారం, అనగా 22 నుంచి 28 సెప్టెంబర్ 2025 వరకు “అంతర్జాతీయ వినికిడా లోప దివ్యాంగుల వారం (ఇంటర్నేషనల్ వీక్ ఆఫ్ డెఫ్ పీపుల్)”ను పాటించడంతో పాటు సెప్టెంబర్ చివరి ఆదివారం, అనగా 28 సెప్టెంబర్ 2025 రోజు “అంతర్జాతీయ వినికిడి లోప దివ్యాంగుల దినం (ఇంటర్నేషనల్ డే ఆఫ్ డెఫ్ పీపుల్స్ డే)” పాటించడం కూడా జరుగుతోంది. అంతర్జాతీయ వినికిడిలోప దివ్యాంగుల వారం–2025 ఇతివృత్తంగా “సంజ్ఞ భాషా హక్కులు లేకుండా చెవిటి వారికి మానవ హక్కులు సాధ్యపడవు” అనబడే అంశాన్ని తీసుకొని ప్రచారం నిర్వహిస్తున్నారు. దివ్యాంగుల్లో వినికిడి లోపం, చెవిటితనం, చెవుడు లేదా బధిర లక్షణాలను గుర్తించి ఆ వర్గాలకు మానవ హక్కుల కల్పనతో పాటు సంజ్ఞ భాషలను నేర్పడం విధిగా జరగాలని ప్రచారం నిర్వహించడం కొనసాగుతోంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ అంచనాల ప్రకారం ప్రపంచవ్యాప్తంగా 466 మిలియన్ల అభాగ్యుల వినికిడిలోప సమస్యలతో బాధ పడుతున్నట్లు తేలింది. వినిడిలోప సమస్యలు అనుభవిస్తున్న వారిలో 34 మిలియన్ల పిల్లలు కూడా ఉండడం విచారకరం. వినికిడిలోప సమస్యల్లో 60 శాతం నివారించదగినవే. నేటి డిజిటల్ యుగంలో డిజే మోతలు, శబ్ద కాలుష్య కోరల్లో చిక్కి 1.1 బిలియన్ల యువత వినికిడిలోప విష వలయం బారిన పడుతున్నట్లు తేల్చారు. చెవిటి సమస్యలతో బాధపడుతున్న దివ్యాంగుల హక్కులను కాపాడడం, ఉచిత విదియను కల్పించడం, సంజ్ఞ భాషలను నేర్పడం, జీవనోపాధులు కల్పించడం, వినికిడి పరికరాలను పంపిణీ చేయడం, వృత్తి ఉద్యోగాల్లో ప్రాధాన్యం ఇవ్వడం, వారి కుటుంబాలకు చేయూత ఇవ్వడం, దివ్యాంగులను గౌరవించడం, క్రీడల్లో ప్రోత్సహించడం, పలు ఉత్సవాల్లో భాగస్వామ్యం కల్పించడం, పలు రంగాల్లో రాణించిన వారిని సన్మానించుకోవడం లాంటి చర్యలు నిరంతరం కొనసాగాలి. దివ్యాంగులు 21 రకాలుగా ఉన్నారు. భారత్‌లో 2.21 శాతం జనాభా దివ్యాంగుల వర్గంలో ఉన్నారు. వీరిలో 56 శాతం వరకు పురుషులు, 44 శాతం మహిళలు ఉన్నారు. భారతీయ దివ్యాంగుల్లో 69 శాతం వరకు గ్రామాల్లోనే నివసిస్తున్నారు అంగవైకల్య జనాల్లో 20 శాతం నడవలేని వారు, 19 శాతం దృష్టిదోషం ఉన్న వారు, 18 శాతం ఇతర వైకల్యాలు ఉన్న వారు, 8 శాతం బహు విధ వైకల్యాలతో బాధ పడుతున్న అభాగ్యులు ఉన్నారు. దివ్యాంగుల్లో 42 శాతం వరకు వివాహాలకు దూరంగా దుర్భర జీవితాలను గడుపుతున్నారు. అంగవైకల్య వర్గాల్లో 36 శాతం మాత్రమే ఉద్యోగ ఉపాధులు పొంది ఉన్నారు. దివ్యాంగుల్లో 62 శాతం పురుషులు, 42 శాతం స్త్రీలు మాత్రమే అక్షరాస్యతను కలిగి ఉన్నారు. వీరిలో 8.5 శాతం మంది గ్రాడ్యుయేట్లు ఉన్నారు. అంగవైకల్యం పుట్టుకతో లేదా ప్రమాదాలు, అసంబద్ధ జీవనశైలి పాటించడంతో రావచ్చు. అంగవైకల్యం ఎలా సంభవించినా వారి బాధలు మాత్రం వర్ణణాతీతం. సాధారణంగా వినికిడి లోపంతో మాట్లాడలేక పోవడమనే సమస్య కూడా ఇమిడి ఉంటుంది.

# స్టేట్ చాంపియన్ ఆఫ్ చేంజ్ నిఫా 2025 అవార్డు గ్రహీతకు ఆత్మీయ సన్మానం

**అగ్ని ధార న్యూస్,( రామగుండం):** పెద్దపల్లి జిల్లా ఎన్టిపిసి అన్నపూర్ణ కాలనీకి చెందిన సమతా ఫౌండేషన్, సమతా గ్రంథాలయ నిర్వాహకురాలు చందనగిరి ప్రమీల ఈనెల 21న దేశ రాజధాని న్యూఢిల్లీలోని భారత మండపంలో నేషనల్ ఇంటిగ్రేటెడ్ ఫోరం ఆఫ్ ఆర్టిస్ట్స్ యాక్టివిట్స్ సంస్థ వారి 2025 రాష్ట్ర ఛాంపియన్ ఆఫ్ చేంజ్ అవార్డును, వరల్డ్ రివార్డ్ ఆఫ్ ఎక్సలెన్స్ ఇంగ్లాండ్ సర్టిఫికెట్ తో పాటు పదివేల రూపాయలు నగదును, మెమోంటోను గీతా మనిషి జ్ఞానానంద మహారాజ్ నిఫా ఫౌండర్ అండ్ చైర్మన్ ప్రిత్పాల్ సింగ్ పన్ను, అశ్విని శెట్టి, దిలీప్ కుమార్, అమిత్ గుప్తా ల చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని శనివారం రోజున సమతా సైనిక దళ్ నాయకులు, సమత ఫౌండేషన్ సభ్యులు నిఫా అవార్డు గ్రహీత చందనగిరి ప్రమీల మెడలో పూలమాలవేసి, స్వీట్ తినిపించి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం వారు మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తితో పే బ్యాక్ టు ద సొసైటీ నినాదంతో సమతా సైనిక దళ్, సమతా ఫౌండేషన్, సమత గ్రంథాలయం ద్వారా ప్రమీల- నగేష్ దంపతులు చేస్తున్న సేవలను కొనియాడారు. 2025 సంవత్సరానికి నేషనల్ ఇంటిగ్రేటెడ్ ఫోరం ఆఫ్ ఆర్టిస్ట్స్ యాక్టివిట్స్ సంస్థ దేశవ్యాప్తంగా వివిధ కళా, సేవా రంగాలలో అత్యుత్తమ సేవలందించిన వారిని రాష్ట్రానికి ఇద్దరు చొప్పున



ఎంపిక చేసిన 48 మందిలో తెలంగాణ రాష్ట్రం, ఎన్టిపిసి నుండి సమతా ఫౌండేషన్ నిర్వాహకురాలు ప్రమీల ఎంపిక కావడం తమకు గర్వంగా ఉందన్నారు. భవిష్యత్తులో మరెన్నో అవార్డులు పొందాలని వారందరికీ ఇంకా ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సమతా సైనిక దళ రాష్ట్ర నాయకులు మార్షల్ దుర్గం నగేష్, పెద్దపల్లి జిల్లా నాయకులు ముడిమడుగుల సురేష్, చీమల ఆనంద్, జిమ్మిడి అశోక్, గూడూరి లవన్ కుమార్, గన్న మహేష్, దుర్గం వెంకట నరసయ్య, ధార మొండయ్య, బెక్కం నిఖిల్ సాయి, హరక్షిత తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటాం

**ఆర్థిక సహాయం అందజేసిన వర్కింగ్ ప్రెసిడెంట్ ధ్యాప నిఖిల్ రెడ్డి**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** ఊర్కొండ మండలంలోని బొమ్మరాశిపల్లి గ్రామానికి చెందిన మద్ది చెన్నయ్య అనారోగ్యంతో మృతి చెందారు విషయం తెలుసుకున్న మాధారం మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాప నిఖిల్ రెడ్డి మృతుడి కుటుంబానికి సానుభూతి తెలుపుతూ కాంగ్రెస్ నాయకుల ద్వారా 5000 వేల రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ధ్యాప నిఖిల్ రెడ్డి యువసేన కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**అమనగల్ పట్టణానికి చెందిన నిరుపేద ముస్లిం మహిళకు రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి 10,000వేల రూపాయలు ఆర్థిక సహాయం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సురమల్ల సుభాష్, నాయకులు చలీచీమల సతీష్, కృష్ణ, జలాల్, జంగయ్య తదితరులు ఉన్నారు.

## ఘనంగా కమాన్ పూర్ లో కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు..!



**అగ్నిధార న్యూస్ కమాన్ పూర్** తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలందరూ చిరకాలం గుర్తించుకునే చిరస్మరణీయుడు తెలంగాణ వాది స్వతంత్ర సమరయోధులు కొండా లక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు. కమాన్ పూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో శనివారం కొండా లక్ష్మణ్ బాపూజీ 110 వ జయంతి వేడుకలను బీసీ సంక్షేమ సంఘం మంథని నియోజకవర్గం అధ్యక్షులు తోట రాజ్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అలుపెరుగని పోరాటం చేయడమే కాకుండా మంత్రి పదవిని తృణప్రాయంగా భావించి రాజీనామా చేసి, తన ఇంటిని సైతం తెలంగాణ రాష్ట్ర సాధన కోసం త్యాగం చేసిన మహనీయుడు కొండా లక్ష్మణ్ బాపూజీ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లాబీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నల్లవెల్లి శంకర్, టిఆర్ఎస్ మండల కన్వీనర్ తాటికొండ శంకర్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు మచ్చగిరి రాము, మాజీ జెడ్పిటిసి సభ్యులు మేకల సంపత్ యాదవ్, ఏఎంసి మాజీ వైస్ చైర్మన్ గుర్రం లక్ష్మీమల్లు, బిజెపి మండల మాజీ అధ్యక్షులు జంగపల్లి అజయ్, టిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షులు బొమ్మగాని అనిల్ గౌడ్, జూలపల్లి, సిద్ది పల్లె గ్రామ మాజీ ఉపసర్పంచులు పోలు దాసరి సాయికుమార్, జాబు సతీష్, బీజేవైఎం మండల అధ్యక్షులు మల్లారపు అరుణ్ కుమార్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు

## మాజీ మంత్రి కేటీఆర్ జన గర్జన సభ విజయవంతం చేద్దాం

**బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు, దారమోని గణేష్**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** రేపు అచ్చంపేట నియోజకవర్గం, నాగర్ కర్నూల్ రోడ్డు లోని బృందావన్ రెస్టారెంట్ వెనుకాల భాగంలో బిఆర్ఎస్ పార్టీ జనగర్జన సభ ఏర్పాటు చేయడం జరిగింది పచ్చని నల్లమల్ల చెట్ల మధ్య గులాబీ రంగు గుబాలించేలా రేపటి బిఆర్ఎస్ పార్టీ సభ ఉండబోతుంది. ఈ సభకు ముఖ్య అతిథులుగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రానున్న తరుణంలో పెద్ద ఎత్తున సభను ఏర్పాట్లు చేయడం జరిగిందనీ బిఆర్ఎస్వి కల్వకుర్తి అధ్యక్షుడు దారమోని గణేష్ తెలిపారు. దీనికి కల్వకుర్తి ,నాగర్ కర్నూల్ కొల్లాపూర్ ,అచ్చంపేట నియోజకవర్గం లోని బిఆర్ఎస్ పార్టీ నాయకులు, మహిళలు, యువకులు పెద్ద ఎత్తున స్వచ్ఛందంగా తరలివచ్చి స్థానిక ఎన్నికల్ల బిఆర్ఎస్ పార్టీ సత్తాని చాటడం కోసం రేపటి నల్ల మల్ల నగరాను విజయవంతం చేయాలని దారమోని గణేష్ పిలుపునివ్వడం జరిగింది. ఇటీవల కాలంలో అచ్చంపేట మాజీ శాసనసభ సభ్యులు గువ్వల బాలరాజు బిఆర్ఎస్ పార్టీని వీడి, బిజెపి పార్టీలో చేరిన సందర్భంగా అచ్చంపేట నియోజకవర్గంలోని బిఆర్ఎస్ పార్టీ క్యాడర్ కి అండగా ఉండడం కోసం ప్రతి మండల కేంద్రాలలో ముఖ్య నాయకుల సమావేశాలను ఏర్పాటు చేసుకోవడం జరిగింది. అందులో భాగంగా నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ క్యాడర్లో నూతన ఉత్సాహాన్ని తీసుకురావడం కోసం రేపటి బిఆర్ఎస్ పార్టీ జన గర్జనని పెద్ద ఎత్తున ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో ప్రతి ఒక్కరు పాల్గొని సభకు తరలిరావాలని దారమోని గణేష్ పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ సుశీలా ఈశ్వరయ్య, మాజీ ఎంపిటిసి చిలుక మంజుల శ్రీనివాస్ రెడ్డి, మాజీ వార్డు సభ్యులు సాయిరాం, బిఆర్ఎస్వి నాయకులు ముబిన్, నరసింహ, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## లలిత దేవిగా దుర్గా మాత అమ్మవారు అవతారం

**అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన ఆలయ ఫౌండర్ జూలూరి రమేష్ బాబు**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** కల్వకుర్తి పట్టణ పరిధిలో శ్రీ కన్యక పరమేశ్వరి అమ్మవారు ఆరవ రోజు శనివారం లలిత త్రిపుర సుందరి దేవి అలంకరణతో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమంలో శ్రీ కన్యకాపరమేశ్వరి దేవాలయ ఫౌండర్ జూలూరి రమేష్ బాబు ఉత్సవ కమిటీ సభ్యులు ముఖ్య అతిథిగా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. అనంతరం జూలూరి రమేష్ బాబు మాట్లాడుతూ, గత 37 సంవత్సరాల నుండి దుర్గామాత అమ్మవారిని నిర్వహిస్తున్నాము అన్నారు. ఇక్కడికి వచ్చే



భక్తులకు నిత్య అన్న ప్రసాదంతో ఉదయం రాత్రి అల్పాహారం కూడా ఏర్పాటు చేస్తున్నాము అని అమ్మవారి కృప ప్రతి ఒక్కరికి ఉండాలని ఈ సందర్భంగా జూలూరు రమేష్ బాబు అమ్మవారిని కోరారు. ఈ కార్యక్రమంలో, నవరాత్రుల కమిటీ అధ్యక్షులు గద్దె రవికుమార్,వాస శేఖర్, కల్వ రమేష్, సంబు ముత్యాలు, పాపిశెట్టి ప్రసాద్, ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు ఉన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన కాంగ్రెస్ నాయకులు



**కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు శతాబ్ది టౌన్షిప్ చైర్మన్ కాసు శ్రీనివాస్ రెడ్డి**

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**తలకొండపల్లి మండలం లింగారావుపల్లి గ్రామంలో బోచుపల్లి అంజయ్య అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందడం జరిగింది. విషయం స్థానిక నాయకుల ద్వారా తెలుసుకున్న తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు శతాబ్ది టౌన్షిప్ మేనేజింగ్ డైరెక్టర్ కాసు శ్రీనివాసరెడ్డి మృతుడి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రగడ సానుభూతి తెలియజేస్తూ 4.000 వేల రూపాయలు ఆర్థిక సహయం స్థానిక కాంగ్రెస్ నాయకుల ద్వారా అందించాడం జరిగింది. ఈ కార్యక్రమంలో లింగరావుపల్లి తాజా మాజీ సర్పంచ్ ఎల్లమ్మ తిరుపతయ్య బొచ్చుపల్లి కృష్ణయ్య, పెద్ద వెంకటయ్య, జంగయ్య, రాములు మల్లెమొగ్గల యాదయ్య, జంగయ్య నరసింహ చిన్న వెంకటయ్య చిన్న రాములు, శ్రీశైలం, రబ్బానీ, తదితరులు పాల్గొనడం జరిగింది.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దోకూరి ప్రభాకర్ రెడ్డి**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)**తలకొండపల్లి మండలం పడకల్ గ్రామానికి చెందిన చెవిటి వెంకటయ్య అనారోగ్యంతో బాధపడుతూ ఉస్మానియా హాస్పిటల్ లో చికిత్స పొందుతూ మరణించడం జరిగింది విషయాన్ని తెలుసుకున్న తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోకూరి ప్రభాకర్ రెడ్డి 3,000 రూపాయలు అలాగే పడకల్ మాజీ ఉప సర్పంచ్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జల్లల శ్రీశైలం యాదవ్ 3000 రూపాయలు వారి కుటుంబ సభ్యులకు సాను భూతి తెలుపుతూ అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఎంపీటీసీ జోగి రమేష్, జల్లెల శ్రీశైలం యాదవ్, తుల తిరుపతి గౌడ్, జోగు రామచంద్రయ్య బురిగల్లా రమేష్, చెవిటి, బాల మైసయ్య, జల్లెల పెద్ద యాదవ్, బండగల రమేష్, ఎండి గౌస్, ఏం డి బషీర్ బ్యాగరి నరసింహ, జంగయ్య, నరసింహ, మహేష్, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## చారిటబుల్ ట్రస్ట్ ద్వారా మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత


**ట్రస్టు ఛైర్మెన్ ఉప్పల వెంకటేష్**



తలకొండపల్లి మండల పరిధిలోని లింగరావుపల్లిగ్రామపంచాయతీకి చెందిన బండ గళ్ళ పెద్ద మైసయ్య మూడు రోజుల క్రితం అనారోగ్యంతో బాధపడుతు మరణించడం జరిగింది .విషయం మాజీ తాజా మండల్ కోఆప్షన్ సభ్యుడు ఎండి ఇమ్రాన్ ద్వారా విషయం తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మృతుని కుటుంబానికి సానుభూతి తెలుపుతూ ఉప్పల చారిటబుల్ ట్రస్టు ద్వారా 3000 రూపాయలు ఆర్థిక సహాయం కుటుంబ సభ్యులకు అందించడం జరిగింది. అనంతరం నాయకులు ఓరిగంటి వెంకటరెడ్డి 1500 రూపాయలు మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ 1500 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఓరుగంటి వెంకటరెడ్డి, తాజా మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు ఇమ్రాన్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్,వడ్డేమోనీ యాదయ్య, ప్రమోద్ కుమార్, జంగయ్య, రామచంద్రయ్య, యాదయ్య, శివయ్య, కేశవులు, పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**ట్రస్టు ఛైర్మెన్ ఉప్పల వెంకటేష్**



తలకొండపల్లి మండల పరిధిలోని లింగరావుపల్లిగ్రామపంచాయతీకి చెందిన బండ గళ్ళ పెద్ద మైసయ్య మూడు రోజుల క్రితం అనారోగ్యంతో బాధపడుతు మరణించడం జరిగింది .విషయం మాజీ తాజా మండల్ కోఆప్షన్ సభ్యుడు ఎండి ఇమ్రాన్ ద్వారా విషయం తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ మృతుని కుటుంబానికి సానుభూతి తెలుపుతూ ఉప్పల చారిటబుల్ ట్రస్టు ద్వారా 3000 రూపాయలు ఆర్థిక సహాయం కుటుంబ సభ్యులకు అందించడం జరిగింది. అనంతరం నాయకులు ఓరిగంటి వెంకటరెడ్డి 1500 రూపాయలు మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ 1500 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఓరుగంటి వెంకటరెడ్డి, తాజా మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు ఇమ్రాన్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్,వడ్డేమోనీ యాదయ్య, ప్రమోద్ కుమార్, జంగయ్య, రామచంద్రయ్య, యాదయ్య, శివయ్య, కేశవులు, పాల్గొన్నారు.

## శ్రీ మహాలక్ష్మి దేవిగా దుర్గమ్మ



**అగ్నిధారన్యూస్ "(సంగారెడ్డి)"** సంగారెడ్డి జిల్లా రాయికోడ్ మండల్ లోని సింగీతం గ్రామంలో దేవీ నవరాత్రుల్లో భాగంగా ఆరవ రోజు దుర్గమ్మ శ్రీ మహాలక్ష్మి దేవిగా అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు అర్చకులు స్తోత్రలు పారాయణ చేశారు కుంకుమార్చన చేసి హారతి ఇచ్చారు ఈ కార్యక్రమంలో మహిళలు గ్రామ ప్రజలంతా పాల్గొన్నారు

అగ్నిధార
http://www.agnidharanews.com

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వగ్రామంలో జాబ్ మేళా

**నిరుద్యోగ యువత ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి**

**20 కి పైగా కంపెనీలు పాల్గొనగా 250 మందికి పైగా నిరుద్యోగులు హాజరయ్యారు.**

**టాస్క్ సి ఓ ఓ ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి**





**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** వంగూర్ మండలం కొండారెడ్డి పల్లి గ్రామంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనలతో. తెలంగాణ టాస్క్ ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహించడం జరిగింది,ఈ జాబ్ మేళా ప్రత్యేకత స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే ప్రధాన లక్ష్యం, ప్రముఖ అంతర్జాతీయ కంపెనీలు స్థానిక నిరుద్యోగ యువత కు తగిన ఉపాధి అవకాశాలు కల్పించడానికి ముందుకు వచ్చాయి. ముఖ్యంగా పాక్సికాన్ కంపెనీ ముఖ్య ప్రతినిధుల బృందం స్వయంగా హాజరై ఉచిత బస్సు సౌకర్యంతో పాటు బోజన వసతితో కూడిన ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని తెలియజేశారు.ఈ జాబ్ మేళా కు ముఖ్య అతిథిగా విచ్చేసిన టాస్క్ సి ఓ ఓ ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డిరెడ్డి రాఘవేందర్ రెడ్డి గ్రామంలోని శ్రీ హనుమాన్ దేవాలయంలో ఏర్పాటుచేసిన పూజా కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీర్వాదం తీసుకోవడం జరిగింది అనంతరం జాబ్ మేళా కార్యక్రమంలో పాల్గొని ఈ సందర్భంగా టాస్క్ సి ఓ ఓ ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గ్రామంలో నిర్వహించడం చాలా సంతోషకరంగా ఉందని, గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం మా టాస్క్ యొక్క ప్రధాన లక్ష్యమని,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు గౌరవ ఐటీ శాఖామంత్రి శ్రీధర్ బాబు సూచనలతో తెలంగాణ వ్యాప్తంగా అన్ని ప్రాంతాలలో జాబ్ మేళాలు నిర్వహిస్తూ నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలను అందించేందుకు ఒక వేదికగా టాస్క్ (తెలంగాణ అకాడమి ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్) ముందుకు వెళ్తుందని టాస్క్ యొక్క ప్రధాన ఉద్యేశ్యం తెలంగాణ యువతకు ప్రపంచ స్థాయి శిక్షణ,స్కిల్స్ అందించడంతో పాటు,కాలేజీల్లో చదివే విద్యార్థులను పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలతో తీర్చిదిద్ది ఉద్యోగ అవకాశాలను కల్పిస్తున్నామని వీటితోపాటు. పాక్సికం, డిట్ వంటి ప్రముఖ కంపెనీలతో భాగస్వామ్యం వల్ల తెలంగాణ విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో ఉద్యోగ అవకాశాలను సులభంగా అందించగల్గుతున్నామని తెలియజేశారు.ఈ జాబ్ మేళాకు పెద్ద ఎత్తున స్థానిక యువత హాజరై అవకాశాలను సద్వినియోగం చేసుకున్నారు.ఈ సందర్భంగా సొంత గ్రామం యువత కోసం ఇంత గొప్ప అవకాశాన్ని కల్పించినందుకు శ్రీ గౌరవ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి మరియు టాస్క్- సి.ఓ.ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కి అలాగే టాస్క్ బృందానికి గ్రామస్తులు,యువత ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో.డి.ఎల్.పి.ఓ. నర్సిరెడ్డి, స్థానిక నాయకులు మాజీ ఎంపీటీసీ కృష్ణ రెడ్డి,మాజీ సర్పంచ్ పర్వతాలు, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు బొజ్జా వెంకట్ రెడ్డి,ఎనుముల వేమా రెడ్డి,పార్టీ గ్రామ అధ్యక్షులు రాఘవేందర్ యాదవ్ మరియు వీరితోపాటు టాస్క్ పాక్సికం సభ్యులు ముఖ్య ప్రతినిధుల బృందం తదితరులు పాల్గొన్నారు.

# దోపిడీ, పీడన లేని,సొసైటీని నిర్మించాలి

**ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్యదర్శి కామ్రేడ్. కె. విశ్వనాథ్.**

**అగ్నిధారన్యూస్,( రామగుండం):** దోపిడీ, పీడనలు లేని, క్యాస్ట్ లెస్ సొసైటీని ఇండియాలో నిర్మించాలనీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా కార్యదర్శి కామ్రేడ్. కె. విశ్వనాథ్ అన్నారు. శనివారం గోదావరిఖని తిలక్ నగర్ ఐఎఫ్టియు ఆఫీస్ లో . సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ, ఫోరం ఫర్ క్యాస్ట్ లెస్ సొసైంటీ ఇండియా ఆధ్వర్యంలో సత్యశోధక్ సమాజ్ 152వ ఆవిర్భావ కార్యక్రమం. డి లచ్చన్న అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. పార్టీ కేంద్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా జరిగిన ఈ కార్యక్రమంలో కామ్రేడ్. కె. విశ్వనాథ్ ముఖ్య అతిథిగా హాజరయి ప్రసంగించారు. హిందూ ఫాసిజం జడలూనుకున్న ఉన్నదని, దేశంలో ప్రైవేటు జాఢ్యంతో బుసలు కొడుతు న్నదన్నారు. దళితుల, పేదల రాజ్యాంగ హక్కులు కాల రాసివేయ బడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేటు రంగంలో రిజర్వేషన్లు తక్షణమే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పెద్దపల్లి డివిజన్ కార్యదర్శి డి. లచ్చన్న మాట్లాడుతూ ... సమాజ మార్పులో జ్యోతిబాపూలే - సావిత్రిబాయి ఇద్దరూ ఎంతో కృషి చేశారన్నారు. అసమానతలు లేని సమసమాజం ఆవిర్భవించాలని కోరుకున్నారన్నారు. కులం - మతం లేని నూతన సమాజం కోసం తమ శక్తినంత ధారపోశారని ఆమె అన్నారు. దోపిడీ, పీడన, అణిచివేత, వివక్షత, పితృస్వామిక భావజాలం లేని సమాజం కోసం వారు తమ జీవితాలను త్యాగం చేశారని... వారు చూపిన బాటలో వారి ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు ముందుకు కదలాలని అన్నారు. దోపిడీ, పీడనలు లేని, క్యాస్ట్ లెస్ సొసైంటీని ఇండియాలో నిర్మించాలని. ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లో. ఏఐకేఎంఎస్. రాష్ట్ర సహాయ కార్యదర్శి. ఎల్ భీమన్న మాట్లాడుతూ ... వందల, వేల సంవత్సరాలుగా మనువాదం వేరూనుకుని ఉన్నదని, సనాతన ధర్మం పేరుతో స్త్రీలపైన దాడులు, అత్యాచారాలు జరుగుతున్నాయని, అణిచివేత, వివక్షత నిత్యకృత్య మైనదన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 78 సంవత్సరాలు అవుతున్నప్పటికీ ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్న చందంగా పీడిత, తాడిత ప్రజల సమస్యలు ఉన్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగంలో పొందుపరిచిన హక్కులను తుంగలో తొక్కుతున్నారని అన్నారు. దేశంలో దొంగలు పడ్డారని, ప్రజల ఓట్లను సైతం చోరీ చేస్తున్నారనీ, అధికారమే పరమావధిగా ప్రజాస్వామ్యానికి తూట్లు




పొడుస్తున్నారన్నారు. కేంద్ర ఎలక్షన్ కమిషన్ ఒక వర్గానికి కొమ్ము కాస్తోందని, వారికి జేబు సంస్థగా మారిపోయిందని అన్నారు. భారతదేశ స్వేచ్ఛా, స్వాతంత్ర్యాలను, సార్వభౌత్వాన్ని, లౌకికవాదాన్ని పరిరక్షించు కోవాల్సిన తరుణం ఆసన్న మైందన్నారు. ఇంకా ఈ సదస్సులో. సిహెచ్ ఐలయ్య. ఇల్లందుల ముత్తన్న. ఎండి కాసిం.రమేష్. నరసన్న. సంతోష్. ఆనంద్ . తదితరులు పాల్గొన్నారు.

# అతడి వల్లే ఇది సాధ్యమైంది: సెహ్వాగ్ ప్రశంసలు

టీమిండియా యువ ఆటగాడు, హైదరాబాదీ స్టార్ తిలక్ వర్మపై భారత మాజీ ఓపెనర్ వీరేందర్ సెహ్వాగ్ ప్రశంసలు కురిపించాడు. శ్రీలంకతో మ్యాచ్‌లో ఈ యువ బ్యాటర్ అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడని కొనియాడాడు. తిలక్ వర్మ వల్లే టీమిండియా భారీ స్కోరు చేసిందని పేర్కొన్నాడు. అదే విధంగా.. సంజూ శాంసన్ ఆట తీరును కూడా సెహ్వాగ్ ఈ సందర్భంగా ప్రశంసించాడు. ఆసియా కప్-2025 టోర్నమెంట్లో ఇప్పటికే ఫైనల్ చేరిన టీమిండియా.. సూపర్-4లో చివరిగా నామమాత్రపు మ్యాచ్‌లో శ్రీలంకతో తలపడింది. దుబాయ్ వేదికగా శుక్రవారం జరిగిన మ్యాచ్‌లో టాస్ ఓడి తొలుత బ్యాటింగ్ చేసిన భారత్.. నిర్ణీత 20 ఓవర్లలో ఐదు వికెట్ల నష్టానికి 202 పరుగులు చేసింది.

**అభిషేక్‌తో పాటు ఆ ఇద్దరు**

ఓపెనర్ అభిషేక్ శర్మ తనదైన శైలిలో విధ్వంసకర ఇన్నింగ్స్ (31 బంతుల్లో 61) ఆడగా.. మరో ఓపెనర్ శుబ్‌మన్ గిల్ (4) విఫలమయ్యాడు. వన్‌డౌన్‌లో వచ్చిన కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ (12), ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా (2) కూడా పూర్తిగా నిరాశపరిచారు. అయితే, నాలుగో నంబర్ బ్యాటర్.. తిలక్ వర్మ, ఐదో స్థానంలో వచ్చిన సంజూ శాంసన్ బ్యాట్ ఝులిపించి ఇన్నింగ్స్ చక్కదిద్దారు. తిలక్ 34 బంతుల్లో 4 ఫోర్లు, ఒక సిక్సర్ బాది 49 పరుగులతో అజేయంగా నిలవగా.. వికెట్ కీపర్ బ్యాటర్ సంజూ 23 బంతుల్లో 39 పరుగులు చేశాడు. ఆఖర్లో ఆల్‌రౌండర్ అక్షర్ పటేల్ (15 బంతుల్లో 21 నాటౌట్) మెరుపులు మెరిపించాడు.

**తిలక్ వర్మ వల్లే ఇలా..**

ఈ నేపథ్యంలో వీరేందర్ సెహ్వాగ్ తిలక్ వర్మ ప్రదర్శనపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. సోనీ స్పోర్ట్స్ నెట్‌వర్క్‌తో మాట్లాడుతూ.. "అభిషేక్ శర్మ కాకుండా.. ఇంకా ఎవరైనా రాణించాలని, పరుగులు రాబట్టాలని టోర్నీ ఆరంభం నుంచి ఎదురుచూస్తూనే ఉన్నాం. ఈరోజు తిలక్ వర్మ.. సంజూ శాంసన్ ఆ పని చేశారు. వారిద్దరు భారీ ఇన్నింగ్స్ ఆడలేకపోవచ్చు. కానీ ఇద్దరూ అద్భుతమైన, జట్టుకు అవసరమైన ఇన్నింగ్స్ ఆడారు. వీరిద్దరి వల్లే టీమిండియా 200 పరుగుల మార్కు అందుకుంది. ముఖ్యంగా తిలక్ వర్మ ఆఖరి వరకు అజేయంగా ఉండటం కలిసి వచ్చింది. ఇలా ఓ బ్యాటర్ ఇన్నింగ్స్ ఆసాంతం నాటౌట్‌గా ఉన్నాడంటే.. అతడు తప్పక భారీ స్కోరు చేయగలడనే నమ్మకం వస్తుంది.



**ఫైనల్‌కు ముందు ఫామ్‌లో ఉండటం సానుకూలాంశం**

ఫైనల్‌కు ముందు తిలక్ వర్మ, సంజూ శాంసన్ ఇలా బ్యాట్ ఝులిపించడం సానుకూలాంశం. వీరిద్దరి వల్ల టైటిల్ పోరులో భారత జట్టుకు తప్పక ప్రయోజనం చేకూరుతుంది" అని సెహ్వాగ్ అభిప్రాయపడ్డాడు. కాగా 203 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన శ్రీలంక.. టీమిండియా మాదిరే ఐదు వికెట్లు కోల్పోయి సరిగ్గా 202 పరుగులు చేసింది. ఫలితంగా మ్యాచ్ టై కాగా సూపర్ ఓవర్లో భారత్ విజయఢంకా మోగించింది. ఇదిలా ఉంటే.. హైదరాబాదీ స్టార్ తిలక్ వర్మ ఆసియా కప్ తాజా ఎడిషన్‌లో లెఫ్టాండర్ బ్యాటర్ తిలక్ వర్మ ఐదు ఇన్నింగ్స్ ఆడి 144 పరుగులు చేశాడు. మరోవైపు.. సంజూ మూడు ఇన్నింగ్స్‌లో 108 పరుగులు రాబట్టాడు. ఇక ఆదివారం నాటి ఆసియా కప్ ఫైనల్లో టీమిండియా.. దాయాది పాకిస్తాన్‌తో తలపడనున్న విషయం తెలిసిందే.

## ఎమ్మెల్యే సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందజేత

**మార్కెట్ కమిటీ డైరెక్టర్ కేశమల్ల కృష్ణ**



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** వెల్దండ మండలంలోని పెద్దాపూర్ గ్రామ పంచాయతీ కి చెందిన కనుక అలివేలు భర్త కనుక రాములు అనారోగ్యంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ లోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందడం జరిగింది ఎమ్మెల్యే కసి రెడ్డి నారాయణ రెడ్డి సహకారంతో ముఖ్యమంత్రి సహాయనిధి కి దరఖాస్తు చేసుకోగా మజురైన 17,500 వేల రూపాయల చెక్కును బాధితురాలికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో, గుద్దటి లక్ష్మారెడ్డి, నెంట శ్రీను,వరి కుప్పల ఆంజనేయులు, మాద్గుల వెంకటయ్య, కాటిక రాములు కృష్ణయ్య, బాలయ్య, కృష్ణయ్య, బండి రాములు, ధన్వాంతరి, రవి, హరిలాల్ నాయక్, తిరుపతి నాయక్, రమేష్, సుధాకర్, కనుక శివధనుసు, వెంకటేష్,వినోద్,అజార్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

## దుర్గామాత మండపాలను దర్శించుకున్న కాంగ్రెస్ నాయకులు

**పాల్గొన్న మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్ఎస్ అన్వర్.**




**అగ్నిధార న్యూస్ కమన్పూర్** శనివారం కమాన్ పూర్ కేంద్రంలోని దేవి శరన్నవరాత్రుల సందర్భంగా కమాన్పూర్ లోని చత్రపతి శివాజీ యువసేన, శ్రీ వేణుగోపాల స్వామి, కిష్టంపల్లి హనుమాన్ టెంపుల్,బాబూజీ నగర్ లో ఏర్పాటు చేసిన శ్రీ దుర్గాదేవి అమ్మవారి మండపం వద్ద కాంగ్రెస్ నాయకులు ప్రత్యేక పూజలు చేసి అనంతరం గ్రామ ప్రజలతో కలిసి మాట్లాడుతూ లోక మాత అయినటువంటి శ్రీ దుర్గా మాత ఆశీస్సులు కమాన్ పూర్ ప్రజలపై ఎల్లప్పుడు ఉండాలని,సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవించాలని, సకాలంలో వర్షాలు కురిసి రైతులకు అధిక దిగుబడులు రావాలని కోరుకున్నట్లు తెలిపారు,అనంతరం వేద పండితులచి ఆశీర్వచనం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు అన్వర్, కాంగ్రెస్ నాయకులు, పిఎసిఎస్ చైర్మన్ ఇనుగంటి భాస్కరరావు, ఇంగంటి రామారావు, అంబీర్ శ్రీనివాస్, పిన్ రెడ్డి కిషన్ రెడ్డి, రంగు సత్యనారాయణ, బొల్లపెల్లి శంకర్,అనవేని లక్ష్మీరాజం మల్యాల తిరుపతి, మల్యాల మహేష్, నగునూరి నరసయ్య, ముస్తాక్,బొజ్జ సాగర్ బొంపెల్లి మల్లేష్, కుక్క రవి,వెంగళి రాజయ్య, సజ్జనపు శోక్కయ్య, చాట్ల రాజమల్లు, చాట్ల గట్టయ్య జంగపెల్లి రవి, తిరుపతి,కమ్మగోని అనిల్, కాల్వల ప్రకాష్, గెల్లు లింగయ్య, తదితరులు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు

## జెడ్పీటిసి అభ్యర్థిగా అవకాశం కల్పించాలి



**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** తలకొండపల్లి జడ్పీటిసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా సీనియర్ నాయకులు కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు గుజ్జుల మహేష్ ని తలకొండపల్లి జడ్పీటిసిగా అవకాశం కల్పించాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. గత కొన్ని సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేకున్నా పార్టీలో క్రియాశీలకంగా పనిచేయడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడుగా మండల ప్రజలకు సేవలందించడం జరిగింది అని సి డబ్ల్యూసి సభ్యులు మాజీ ఎమ్మెల్యే వంశీ చందర్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తో పాటు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుటుంబ సభ్యులతో సత్సంబంధాలు కలిగి ఉన్న కల్మషం లేని యువ నాయకులు అందరికీ అందుబాటులో ఉండి పార్టీ కోసం నిరంతరం కృషి చేస్తున్నానని పార్టీ లో గుర్తించి జెడ్పీటీసీ గా అవకాశం కల్పించాలని గుజ్జుల మహేష్ పార్టీ నాయకులను కోరారు.

## స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు శిక్షణ



**అగ్నిధార న్యూస్మహమ్మదాబాద్ /గండిడ్:** ఈరోజు మహబూబ్నగర్ జిల్లా గండీడ్ మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో సర్పంచ్ ఎంపీటీసీ, జెడ్పిటిసి ఎన్నికలకు సంబంధించి డ్యూటీ పడినటువంటి ఉపాధ్యాయులందరికీ ట్రైనింగ్ నిర్వహించడం జరిగింది కార్యక్రమంలో మండల విద్యాధికారి రుద్రారం జనార్ధన్ ఆర్.పి.లు శ్రీకాంత్ రామ్ గోపాల్ వర్మ, అంజిలయ్య, కృష్ణ రెడ్డి, సంజీవ రెడ్డి, కుర్మయ్య, టి ఎస్ సి పి ఎస్ జిల్లా అధ్యక్షులు కేఎం చంద్రకాంత్,పిఆర్టి యు టిఎస్ మండల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, టిఎస్ యుటిఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి పగిడ్యాల్ బోరు కృష్ణయ్య, పిఆర్టి యు తెలంగాణ మండల అధ్యక్షులు మైపాల్ రెడ్డి ప్రధాన కార్యదర్శి సంజీవరెడ్డి టీజీ యూఎస్ మండల అధ్యక్షులు రవీందర్, ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్, టీఎస్ సిపిఎస్ మండల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి దోమ లక్ష్మయ్య, సీనియర్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

http://www.agnidharanews.com
అగ్నిధార
నిజాల నిప్పు కణిక

# యువత సద్వినియోగం చేసుకోవాలి

నైపుణ్య కోర్సులతో ఉపాధి గ్యారెంటీ.
పెద్దపల్లి లో ఆధునాతన సాంకేతిక కేంద్రం ప్రారంభం
పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు.

**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి, సెప్టెంబర్-27:** ఏ.టి.సి నైపుణ్య కోర్సులను యువత సద్వినియోగం చేసుకోవాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. శనివారం పెద్దపల్లి ఐటిఐ కేంద్రం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఆధునాతన సాంకేతిక కేంద్రం ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,.. 2324 కోట్లు పైగా ఖర్చు చేసి ప్రజా ప్రభుత్వం 65 ఐటిఐ సెంటర్ లను ఆధునాతన సాంకేతిక కేంద్రాలుగా అప్ గ్రేడ్ చేస్తున్నామని అన్నారు. ఏ.టి.సి నందు నైపుణ్య శిక్షణ పోందిన పిల్లలకు కనీసం 20 వేల రూపాయల ప్రారంభ వేతనంతో ఉపాధి లభించేలా అనేక కంపెనీలతో ప్రభుత్వం ఒప్పందం చేసుకుందని అన్నారు. పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలు విద్యార్థులకు అందించేందుకు టాటా సంస్థ సహకారంతో వివిధ కోర్సులు ఏ.టి.సి లో విద్యార్థులకు నేర్పిస్తున్నామని అన్నారు. మన జిల్లాలో ఏ.టి.సి లో 250 పైగా



విద్యార్థులు శిక్షణ పొందుతున్నారని తెలిపారు. పెద్దపల్లి లలో ఐటిఐ ఏర్పడి 65 సంవత్సరాలు దాటిందని, ఇక్కడ కోర్సులు చేసిన అభ్యర్థులు సింగరేణి లో కూడా అనేక అవకాశాలు పొందారని అన్నారు. ప్రస్తుత ఏ.టి.సి సెంటర్ ద్వారా అందించే నైపుణ్య శిక్షణ చాలా ప్రాముఖ్యమైందని అన్నారు. తల్లిదండ్రులు ఇంజనీరింగ్, ఎంబిఏ వంటి కోర్సులనే కాకుండా మంచి ఉపాధి అవకాశాలు సత్వరం లభించే ఏ.టి.సి కోర్సుల వైపు కూడా తమ పిల్లలను ప్రోత్సాహించాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. తల్లిదండ్రుల ఆశలను నెరవేర్చే దిశగా పిల్లలు బాగా చదువుకొని



మన జిల్లాకు మంచి పేరు తీసుకుని రావాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్, ఐటిఐ ప్రిన్సిపల్ బుసిరెడ్డి వెంకటరెడ్డి, సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర సాధనకు అలుపెరగని పోరాటం

యోధుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ.
స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణ శ్రీ.
ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు మంత్రి పదవి రాజీనామా చేసిన త్యాగశీలి
అట్టహాసంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు.

**అగ్నిధారన్యూస్ పెద్దపల్లి, సెప్టెంబర్ -27:** ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనకు అవిరళ కృషి చేసిన అలుపెరగని పోరాట యోధుడు ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ అని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణ శ్రీ అన్నారు. శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకల్లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణ శ్రీ పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసిన అనంతరం కొండా లక్ష్మణ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణ శ్రీ మాట్లాడుతూ నిజాం పరిపాలన నుండి స్వాతంత్రం, దాని తర్వాత కూడా ఒక రూపం ఇవ్వాలని ప్రత్యేక తెలగాణ రాష్ట్ర సాధన కోసం కొండా లక్ష్మణ్ బాపూజీ పోరాటం చేశారని, మన రాష్ట్రాన్ని కష్టపడి అభివృద్ధి చేసుకొని వారి ఆశయాలను నెరవేర్చాలని అన్నారు. మాటలకు మాత్రమే పరిమితం కాకుండా , తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కొరకు మంత్రి పదవిని సైతం 1969 ఉద్యమ సమయంలో రాజీనామా చేసిన త్యాగశీలి కొండా లక్ష్మణ్ బాపూజీ అని, అటువంటి మహనీయుల త్యాగాల ఫలితాలు నేటి తరానికి బంగారు బాటలు వేశాయన్నారు. కొండా లక్ష్మణ్ బాపూజీ సామాజిక అభ్యున్నతి కొరకు కృషి చేసిన మహనీయుడని, ఆనాటి పరిస్థితులను ఎదుర్కొని న్యాయవాదిగా పేదలకు ఉచిత న్యాయ సేవలు అందించారని అన్నారు. హైదరాబాద్ రాష్ట్రంలో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో శాసన సభ్యులుగా సేవలు అందించారని, మలిదశ ఉద్యమానికి వేదిక అందించారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు నిరంతరం శ్రమించిన మహనీయుల జయంతిని అధికారికంగా నిర్వహించడం సంతోషకరమని అన్నారు. తెలంగాణ ఏర్పాటులో కొండా లక్ష్మణ్ బాపూజీ కృషిని గుర్తించి ప్రభుత్వం ఉద్యానవన విశ్వ విద్యాలయానికి ఆయన పేరు పెట్టిందని, అధికారికంగా జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తుందని తెలిపారు.



కొండా లక్ష్మణ్ బాపూజీ తన జీవితంలో సమాజ శ్రేయస్సు కోసం అనేక త్యాగాలు చేశారని, ఆ స్ఫూర్తి మనమంతా తీసుకొని ముందుకు సాగాలని, ఆయన కీర్తిని , చేసిన పనులను ప్రజలలోకి విస్తృతంగా తీసుకొని వెళ్లాలని అన్నారు. అంతకు ముందు కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతిని పురస్కరించుకొని వివిధ సంఘాల ప్రతినిధులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు , ఇతర ప్రజా ప్రతినిధులు, వెనకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి రంగారెడ్డి, పద్మశాలి, బి.సి. కుల భాంధవులు, వివిధ కుల సంఘాల ప్రతినిధులు, అన్ని శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏ. ఓ. , సిబ్బంది, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహిస్తుంది

ముఖ్యమంత్రి క్రీడలపై ప్రత్యేక దృష్టి..



పెద్దపల్లిలో రూ.2.30 కోట్లతో బ్యాట్మింటన్ ఇండోర్ స్టేడియం ఏర్పాటు.. పెద్దపల్లి ఎమ్మెల్యే శ్రీ . చింతకుంట విజయరమణ రావు .. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహించడంలో భాగంగా పెద్దపల్లి జిల్లా కేంద్రంలోనీ స్థానిక మార్కెట్ యార్డ్ ఆవరణలో బ్యాడ్మింటన్ ఇండోర్ స్టేడియం నిర్మించేందుకు ప్రభుత్వం నుండి రూ.2.30 కోట్లు మంజూరు చేపించి శనివారం రోజున నిర్మాణానికి స్థానిక నాయకులతో కలిసి పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పెద్దపల్లి పట్టణంలో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ కోసం గతంలో అసంపూర్తిగా నిర్మించబడిన స్ట్రక్చర్ ను బ్యాడ్మింటన్ ఇండోర్ స్టేడియం గా తీర్చిదిద్దేందుకు జిల్లా కలెక్టర్ తో కలిసి ఇటీవల ప్రణాళికను రూపొందించి బ్యాట్మెంటన్ ఇండోర్ స్టేడియం నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. నూతన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ను ప్రస్తుతం ఉన్న కూరగాయల మార్కెట్ ఆవరణలోనే దాదాపు రూ.5 కోట్లతో నిర్మింపబడుతోందని అన్నారు. బ్యాడ్మింటన్ ఇండోర్ స్టేడియం పనులను వేగవంతం చేసి క్రీడాకారులకు అందజేయడం జరుగుతుందని వివరించారు. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఇండోర్ స్టేడియం నిర్మిస్తున్నట్లు చెప్పారు.

ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ ఈర్ల స్వరూప, మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అన్న ప్రసాద వితరణ కార్యక్రమం



**అగ్నిధార గోదావరిఖని టౌన్ సెప్టెంబర్ 27** అంతర్గం మండలం బ్రాహ్మణ పల్లి గ్రామంలో శరన్నవరాత్రి ఉత్సవాలు ను పురస్కరించుకొని దుర్గ బావని యూత్ ఆద్వర్యం లో శనివారం రోజున 22 డివిజన్ కార్పొరేటర్ కౌశిక హరి లత అమ్మవారి పూజలో పాల్గొని అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## నాటిమొండికుంట నేడులక్ష్మీకుంట -మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

**అగ్నిధార న్యూస్ వనపర్తి జిల్లా:** శ్రీనివాసపూర్ రిజర్వ్ ఫారెస్ట్ పరిధిలోని చిన్న చెరువు "మొండికుంట" గతంలో నిరుపయోగంగా ఉండేది. అయితే మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ప్రణాళికతో, నాటి ముఖ్యమంత్రి కె.సి.ఆర్ సహకారంతో ఈ కుంటను ఆధునీకరించి "లక్ష్మీకుంట"గా అభివృద్ధి చేశామని శనివారం లక్ష్మి కుంట ను సందర్శించిన సందర్భంగా అన్నారు. ఈరోజు సమృద్ధిగా వర్షాలు కురిసి చెరువు అలుగు పారుతున్న సందర్భంలో రైతులు, బి.ఆర్.ఎస్ నాయకుల ఆహ్వానం మేరకు నిరంజన్ రెడ్డి స్వయంగా ట్రాక్టర్ నడుపుతూ లక్ష్మీకుంట చెరువును చేరుకొని గంగమ్మతల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "రైతుల అభ్యర్థన మేరకు ఈ చెరువును ఆధునీకరించాము. దాదాపు 4 కిలోమీటర్ల దూరంలో ఉన్న ఈదుల చెరువు నుండి లిఫ్ట్ ద్వారా రెండు సంవత్సరాలు నీరు నింపడం జరిగింది. ఈ ఏడాది వర్షాలు కురిసి సహజంగానే నిండిపోవడం సంతోషకరం. దీని వలన సుమారు 400 బోర్లు రీఛార్జ్ అవుతూ, 650 ఎకరాలకు సాగునీరు అందుతుంది. అదేవిధంగా ఫారెస్ట్‌లోని కుందేలు, నెమళ్లు,



దుప్పులు వంటి అటవీ జంతువులకు నీటి సౌకర్యం కలుగుతోంది" అని తెలిపారు. రైతులు, నాయకులు ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గట్టు యాదవ్, నందిమల్ల అశోక్, కె. మాణిక్యం, గంధం పరంజ్యోతి, దేవర్ల నరసింహ, చిట్యాల రాము, బాలకిష్టి, బాబు నాయక్, భరత్, సిరివాటి శంకర్, ఎల్లస్వామి, సేవ్యా నాయక్, కంచ నిరంజన్, శరత్ బాబు, పాసుల సురేష్, పోలికల సుధాకర్, జానంపేట శ్రీను, బాగ్యరాజు, విజయ్ సాగర్, లక్ష్మణ్ గౌడ్, శివ గౌడ్, కరుణాకర్, మునికుమార్, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్
ప్రెసిడెంట్ ధ్యాప నిఖిల్ రెడ్డి

**అగ్ని ధార న్యూస్ (కల్వకుర్తి)** ఊర్కొండ మండలంలోని ఇప్పపహాడ్ గ్రామానికి చెందిన బుద్ధుల బుచ్చమ్మ అనారోగ్యంతో మృతి చెందారు విషయం తెలుసుకున్న మాధారం మాజీ సర్పంచ్, కాంగ్రెస్ మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ద్యాప నిఖిల్ రెడ్డి మృతుడి కుటుంబానికి సానుభూతి తెలుపుతూ కాంగ్రెస్ నాయకుల ద్వారా 5000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమం లో ఐఎన్ టిసి మండల అధ్యక్షుడు మాదారం శ్రీనివాస్ గౌడ్, యువసేన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సాల్వాది నాగరాజు, సేవాదళ్ జిల్లా ప్రధాన కార్యదర్శి దుబ్బ యాదయ్య, మాజీ వార్డు మెంబర్ డోరటి చంద్రశేఖర్, దుబ్బ రాజు, దుబ్బ జంగయ్య, ఏకుల వర్షిత్, దుబ్బ బిట్టు,ధ్యాప నిఖిల్ రెడ్డి యువసేన సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ పై అనుచిత వ్యాఖ్యలు ఖండిస్తున్న

కే వి పి ఎస్ జిల్లా కార్యదర్శి కల్లెపల్లి అశోక్.



**అగ్నిధార న్యూస్ పెద్దపల్లి** అత్యున్నత భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బిఆర్ గవాయ్ పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన సిద్దిపేట న్యాయవాదులు ప్రొద్దుటూరు శ్రీకాంత్, ఎం మురళీమోహన్ రావు లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని. కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కే వి పి ఎస్ ) పెద్దపల్లి జిల్లా కార్యదర్శి కల్లేపల్లి అశోక్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సి జె ఐ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన న్యాయవాదులను బార్ కౌన్సిల్ నుండి న్యాయవాదుల లైసెన్స్ తొలగించాలని కోరారు. భవిష్యత్తులో అత్యున్నతమైనటువంటి న్యాయవ్యవస్థ పట్ల అగ్రకులాల మనువాదపు చాందస భావాలు గల వ్యక్తులు చేస్తున్న వెకిలి వాక్యాలు పునరావృతంగా కాకుండా కఠినమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

## తబిత ఆశ్రమంలో బతుకమ్మ సంబరాలు



**అగ్నిధార న్యూస్ గోదావరిఖని టౌన్ సెప్టెంబర్:27** మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం సౌజన్యంతో రామగుండం తబిత ఆశ్రమంలో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ్రమంలోని బాలికలు సాంప్రదాయ వస్త్రధారణలో బతుకమ్మలు అలంకరించి పాటలు పాడుతూ, ఆటలు ఆడి ఆనందంగా పాల్గొన్నారు. బతుకమ్మ సంబరాలు పిల్లలకు సాంప్రదాయ పండుగల పట్ల అవగాహన కలిగించడమే కాక, సాంస్కృతిక విలువలను పరిచయం చేస్తాయని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో బాల సంక్షేమ సమితి సభ్యులు సుమలత , శ్యామ్ సుందర్ జిల్లా బాలల పరిరక్షణ అధికారి జితేందర్ పరిరక్షణ అధికారులు నిర్మల కనకరాజు తబిత ఆశ్రమ నిర్వాహకులు వీరేంద ర్, విమల గార్లు మరియు చైల్డ్ లైన్ కో ఆర్డినేటర్ ఉమాదేవి సఖి (సి ఎ)స్వప్న, డీ సీ పీ యు సిబ్బంది శ్యామల, సంతోష్ మమత, సుమతి కాలనీ వాసులు ఆశ్రమం పిల్లలు పాల్గొన్నారు

## బీసీలకు 42శాతం రిజర్వేషన్లు చరిత్రాత్మకం


మండ్ల దేవన్న నాయుడు.



**అగ్ని ధార న్యూస్ వనపర్తి జిల్లా:** రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం జీఓ జారీ చేయడం చారిత్రాత్మక నిర్ణయమని వాల్మీకి సంఘం ఉమ్మడి జిల్లా కన్వీనర్, కాంగ్రెస్ నాయకుడు మండ్ల దేవన్న నాయుడు హర్షం వ్యక్తం చేశారు. ఈ జీఓ వల్ల వెనుకబడిన వర్గాల కల నెరవేరిందని అన్నారు. ఈ నిర్ణయానికి సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం ప్రభాకర్, వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అన్ని వర్గాలు, పార్టీలు సహకరించి సమాజంలో సౌభ్రాతృత్వం పెంపొందించాల్సిన అవసరం ఉందని ఆయన పిలుపునిచ్చారు.

## పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి.

టీఎస్ సిపిఎస్ ఈ యు జిల్లా అధ్యక్షులు కె.యం.చంద్రకాంత్.



**అగ్నిదార న్యూస్మహమ్మదాబాద్/ గండీడ్:** టీఎస్ సిపిఎస్ ఈ యు మహబూబ్ నగర్ జిల్లా నూతన కార్యవర్గం ఏర్పాటు అయిన సందర్భంగా స్థానిక శాసన సభ్యులు శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి ని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో కలవటం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కేయం చంద్రకాంత్ మాట్లాడుతూ మేనిఫెస్టో లో ఇచ్చిన హామీ ప్రకారం నూతన సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలుచేసి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న దాదాపు రెండు లక్షల యాభై వేల మంది సీపీఎస్ ఉద్యోగ ఉపాధ్యాయులకు జీవిత చరమాంకంలో ఆర్థిక భద్రత కల్పించాలని కోరారు . ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రాఘవేంద్ర రెడ్డి, రాష్ట్ర ఐటీ సెల్ కన్వీనర్ గడ్డం వెంకటేష్, జిల్లా కారదర్శులు ఖాదర్, బాల్ రాజ్, రామానాయుడు, రాఘవేందర్ రావు, ప్రేమ్ రాజు, సంజీవ్ కుమార్, సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రోన్ల ద్వారా ఆహార పంపిణీ



**హైదరాబాద్ :** భారీ వర్షాలతో పాటు ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్‌ల నుండి నీటిని విడుదల చేస్తుండటంతో మూసీ నది ఉగ్రరూపం దాల్చింది. దీంతో నగరంలోని పలు ప్రాంతాలు నీట మునిగాయి. చాదర్‌ఘాట్, పురానాపూల్, ఎంజీబీఎస్, మూసారాంబాగ్ తదితర ప్రాంతాలను వరద ముంచెత్తింది. లోతట్టు ప్రాంతాలు పూర్తిగా నీట మునిగాయి. దీంతో అధికా రులు డ్రోన్ల ద్వారా బాధితులకు ఆహారం, మంచినీరు అంది స్తున్నారు. హైడ్రా, రెవెన్యూ, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, జీహెచ్ ఎంసీ సమన్వయంతో సహాయక చర్యలు చేపట్టాయి. హైడ్రా కమిషనర్ రంగనాథ్ వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించారు.

**మంజీరా నదికి పోటెత్తుతున్న వరద**

సంగారెడ్డి, మెదక్ జిల్లాలను మంజీరా నది వరద వణికిస్తోంది. సింగూరు, మంజీరా బ్యారేజీల నుంచి మంజీరా నదికి భారీ వరద వస్తోంది. మంజీరా ఉగ్రరూపానికి ఏడుపాయల వనదుర్గా ఆలయం గత కొన్ని రోజులుగా వరద నీటిలోనే ఉంటోంది. వరద ధాటికి ఆలయం వద్ద ప్రసాదాల పంపిణీ షెడ్డు కొట్టుకుపోయింది. అమ్మవారి ఆలయానికి వచ్చే దారులన్నీ మూసివేశారు. నదీ పరీవాహక ప్రాంతాల్లో వేలాది ఎకరాల్లో పంట నీట మునిగింది. రైతులు, పశువుల కాపరులు, మత్స్యకారులు నది వైపు వెళ్లవద్దని అధికారులు హెచ్చరించారు.

**ముందే హెచ్చరించినా పట్టించుకోలేదు**

భారీ వర్షాలతో హైదరాబాద్ నగరం జల దిగ్బంధంలో చిక్కుకోవడానికి సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఇది ప్రభుత్వ వైఫల్యం కాదని, నేరపూరిత నిర్లక్ష్యమని ఆయన ఘాటుగా విమర్శించారు. వాతావరణ శాఖ ముందుగానే తీవ్ర వర్షాలు కురుస్తాయని హెచ్చరించినా, కాంగ్రెస్ ప్రభుత్వం ఏమాత్రం అప్రమత్తంగా వ్యవహరించ లేదని ఆయన మండిపడ్డారు.వరద తీవ్రతను అంచనా వేయ డంలో, ప్రణాళికలు రచించడంలో, ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం సాధించడంలో సర్కారు పూర్తిగా విఫలమైందని హరీశ్‌రావు ఆరోపించారు. ప్రభుత్వ యంత్రాంగం ఎలాంటి ముందస్తు చర్యలు చేపట్టకపోవడం దుర్మార్గమని అన్నారు. ప్రభుత్వ ముందుచూపు లోపం వల్లే పండుగ వేళ ఊళ్లకు వెళ్లే ప్రయాణికులు ఎంజీబీఎస్ బస్టాండులో వరద నీటిలో చిక్కుకుని రాత్రంతా భయంతో గడపాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు.మూసీ నది ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తుండటంతో పరీవాహక ప్రాంతాల ప్రజలు ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని బతుకుతున్నారని హరీశ్‌రావు తెలిపారు. ఇలాంటి క్లిష్ట సమయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన బురద రాజకీయాలను కాసేపు పక్కనపెట్టి, సహాయక చర్యలపై దృష్టి పెట్టాలని సూచించారు. వరదల్లో చిక్కుకున్న ప్రయాణికులను వెంటనే సురక్షిత ప్రాంతాలకు తరలించాలని డిమాండ్ చేశారు.మూసీ పరిసర ప్రాంతాల్లో ముంపునకు గురయ్యే ప్రజలను గుర్తించి, వారికి ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తూ సురక్షిత ప్రాంతాలకు తరలించి భరోసా కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. హైదరాబాద్ ప్రజలతో పాటు రాష్ట్ర ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని హరీశ్‌రావు విజ్ఞప్తి చేశారు.

# హైదరాబాద్‌లో ముప్పై ఏళ్ల మహా ప్రళయం

**ఉగ్రరూపం దాల్చిన మూసీ...**

**జలదిగ్బంధంలో ఎంజీబీఎస్, అప్రమత్తమైన యంత్రాంగం**



**హైదరాబాద్ :** మహానగరాన్ని ప్రకృతి విపత్తు కమ్మేసింది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా, చారిత్రక మూసీ నది దాదాపు మూడు దశాబ్దాలలో ఎన్నడూ చూడని విధంగా ఉగ్రరూపం దాల్చింది. జంట జలాశయాలైన హిమాయత్‌సాగర్, ఉస్మాన్‌సాగర్ (గండిపేట) గేట్లను తెరవడంతో, నగరంలోకి వరద నీరు వేగంగా ప్రవేశించింది. పురానాపూల్ బ్రిడ్జి వద్ద మూసీ నది ఏకంగా 13 అడుగుల ఎత్తులో ప్రవహిస్తుండటం ఈ పరిస్థితి తీవ్రతను తెలియజేస్తోంది. ఈ మహా ప్రవాహం కారణంగా నగరంలో జనజీవనం పూర్తిగా స్తంభించిపోయింది. లోతట్టు ప్రాంతాలు పూర్తిగా నీట మునిగాయి, దీంతో ప్రజలు తీవ్ర ఆందోళనలో ఉన్నారు.మూసీ వరద ఉధృతికి మహాత్మా గాంధీ బస్ స్టేషన్ (ఎంజీబీఎస్) పూర్తిగా నీట మునిగింది. దీంతో బస్ స్టాండ్ జలదిగ్బంధంలోకి వెళ్లిపోయింది. శుక్రవారం అర్ధరాత్రి వేళ వరద నీరు ఎంజీబీఎస్ ప్రాంగణంలోకి చేరడంతో, టీజీఎస్ఆర్టీసీ అధికారులు బస్సుల రాకపోకలను తాత్కాలికంగా నిలిపివేశారు. ఎంజీబీఎస్ బస్ స్టేషన్‌కు వెళ్లే రెండు ప్రధాన బ్రిడ్జిలు నీట మునగడం పరిస్థితి తీవ్రంగా మారింది. టీజీఎస్ఆర్టీసీ ఎండీ సజ్జనార్ అధికారికంగా ఈ మూసివేతను ప్రకటించారు.వరద ఎంజీబీఎస్‌లోకి చేరిన తక్షణమే, డీఆర్ఎఫ్ సిబ్బంది యుద్ధ ప్రాతిపదికన స్పందించా రు. డీఎఫ్ఓ యజ్ఞ నారాయణ, ఎస్ఎఫ్ఓ శ్రీనివాస్ ఆధ్వర్యం లో, సిబ్బంది తాళ్ల సాయంతో ప్రయాణికులను సురక్షితంగా బయటకు తీసుకెళ్లారు. ఈ ఘటన ఎంజీబీఎస్ చరిత్రలో అరుదైనదిగా నిలిచింది. ప్రయాణికులకు ఇబ్బంది కలగకుండా, ఎంజీబీఎస్ నుంచి బయలుదేరే బస్సులను నగరంలోని ఇతర ప్రాంతాల నుంచి సంస్థ మళ్లించారు. ఆదిలాబాద్, కరీంనగర్, మెదక్, నిజామాబాద్ వైపు వెళ్లే సర్వీసులు జేబీఎస్ నుంచి నడుస్తున్నాయి. వరంగల్, హన్మకొండ వైపు వెళ్లేవి ఉప్పల్ క్రాస్ రోడ్స్ నుంచి, సూర్యాపేట, నల్గొండ, విజయవాడ వైపు వెళ్లేవి ఎల్బీనగర్ నుంచి, మహబూబ్‌నగర్, కర్నూల్, బెంగళూరు వైపు వెళ్లేవి ఆరాంఘర్ నుంచి తమ గమ్యస్థానాలకు చేరుకుంటున్నాయి. ప్రయాణికులు ఎంజీబీఎస్‌కు రావొద్దని టీజీఎస్ఆర్టీసీ విజ్ఞప్తి చేసింది.

**ప్రాణాల కాపాడిన రెస్క్యూ బృందాలు**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు జీహెచ్ఎంసీ, పోలీస్, హైడ్రా, ట్రాఫిక్ విభాగాల అధికారులు సమన్వయంతో సహాయక చర్యలు చేపట్టారు. లోతట్టు ప్రాంతాల్లో నివసిస్తున్న 1000 మందికి పైగా ప్రజలను అధికారులు తాత్కాలిక పునరావాస కేంద్రాలకు తరలించారు. పురానాపూల్ శివాలయంలో వరద నీటిలో చిక్కుకుపోయిన నలుగురు ఆలయ సిబ్బందిని కాపాడేందుకు హైడ్రా డీఆర్ఎఫ్ సిబ్బంది రంగంలోకి దిగారు. నీటి ప్రవాహం పెరగడంతో ఆపరేషన్‌కు అంతరాయం ఏర్పడింది. శివాలయం పైనే పూజారి కుటుంబం ఉండిపోగా, వారికి టిఫిన్స్ భోజనాలు అందించారు. ఔటర్ రింగ్ రోడ్డు (ఓఆర్ఆర్) సర్వీస్ రోడ్డుపై కూడా వరద బీభత్సం కనిపించింది. ఉస్మాన్ సాగర్ గేట్లు ఎత్తడంతో నార్సింగి మంచిరేవుల మధ్య సర్వీసు రోడ్డుపై వరద పారింది. బారికేడ్లు పెట్టినా పట్టించుకోకుండా ఆటో ట్రాలీలో రోడ్డు దాటేందుకు ప్రయత్నించిన డ్రైవర్, అందులోని నలుగురిని హైడ్రా ఆఖీఈ బృందాలు రాత్రివేళ సురక్షితంగా కాపాడాయి.

చాదర్‌ఘాట్ వంతెన వద్ద భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. చిన్న బ్రిడ్జి మూసివేయడంతో, పెద్ద బ్రిడ్జి పైనుంచి వాహనాలు రాకపోకలు కొనసాగించాయి. అంబర్‌పేట్ ? దిల్‌సుఖ్‌నగర్ రహదారి పూర్తిగా మూసివేశారు.

**పునరావాస కేంద్రాల్లో బాధితులు**

వరద ప్రభావిత ప్రాంతాల్లోని కుటుంబాలను సురక్షిత ప్రాంతా లకు తరలించి, పునరావాస కేంద్రాల్లో అవసరమైన సౌకర్యా లు కల్పిస్తున్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, హైదరాబాద్ ప్రజలకు ఇబ్బందులు కలగకుం డా అన్ని చర్యలు తీసుకుంటున్నామని, ముంపుకు గురైన కు టుంబాల ను పునరావాస కేంద్రాలకు తరలించినట్లు వెల్లడించారు.

**పునరావాస కేంద్రాల వివరాలు:**

శంకర్ నగర్ ప్రాంతంలోని దాదాపు 500 మంది నిర్వాసితులు షాజాదీ మసీదులో వసతి పొందుతున్నారు.

మలక్‌పేట్ సర్కిల్‌లోని మూసానగర్ కమ్యూనిటీ హాల్ లో 150 మంది వసతి పొందుతున్నారు. దుర్గా నగర్, అంబేద్కర్ నగర్ నిర్వాసితులు (దాదాపు 45 కుటుంబాలు) మూసారాం బాగ్ వంతెనకు సమీపంలో ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో వసతి పొందుతున్నారు. కృష్ణ నగర్ కమ్యూనిటీ హాల్‌కు 32 మందిని తరలించి ఆహారపదార్థాలు అందిస్తున్నారు. భూ లక్ష్మీ ఆలయం నుంచి 55 మందిని గోడే-కి-ఖబర్ కమ్యూనిటీ హాల్‌కు తరలించారు. ఈ కేంద్రాల్లో ఉన్న ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. బతుకమ్మ, దసరా పండుగలకు వెళ్లే ప్రయాణికులకు ఇబ్బందులు లేకుండా ఆర్టీసీ ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసింది. మంజీరా నది మహోగ్రరూపం దాల్చింది. ఏడు పాయల ఆలయం వద్ద వరద ఉధృతి కొనసాగుతోంది, వరద ఆలయం పైకప్పును తాకుతోంది. దీంతో ఆలయం వద్దకు ఎవరూ రావొద్దని హెచ్చరికలు జారీ చేశారు. వరద ఉధృతికి ప్రసాదాల పంపిణీ షెడ్డు కొట్టుకుపోయింది. మంజీరా బ్యారేజీకి భారీగా వరద నీరు చేరడంతో 1.20 లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేశారు. భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం 46.60 అడుగులకు చేరింది. మొదటి ప్రమాద హెచ్చరిక కొనసాగుతోంది. నీటిమట్టం 48 అడుగులకు చేరితే రెండవ ప్రమాద హెచ్చరిక జారీ చేయనున్నట్లు అధికారులు తెలిపారు.

యాదాద్రి జిల్లాలో కూడా మూసీ ఆగ్రహం కనిపించింది. జూలూరు ? రుద్రవెల్లి వద్ద వంతెనపైగానే వరద ప్రవహించడంతో పోచంపల్లి ? బీబీనగర్ రహదారిపై రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. ప్రాణ నష్టం జరగకుండా అధికారులు హెచ్చరికలు జారీ చేస్తూనే ఉన్నారు. మూసీ ఒడ్డునకు, వంతెనలకు దగ్గరగా వెళ్లవద్దని అధికారులు ప్రజలను విజ్ఞప్తి చేశారు. అయితే, కొంతమంది ప్రజలు పురానాపూల్, నయాపూల్ బ్రిడ్జిల నుంచి వరద నీటిని చూసి ఆశ్చర్యానికి లోనవడం, సెల్ ఫోన్లలో వీడియోలు తీసుకోవడం, సెల్ఫీలు దిగడం వంటి చర్యలకు పాల్పడుతున్నారు. అటువంటి ప్రమాదకర చర్యల పట్ల పోలీసులు కఠినంగా వ్యవహరిస్తున్నారు, పురానాపూల్ బ్రిడ్జి పైన చిరు వ్యాపారులను కూడా పోలీసులు అనుమతించడం లేదు.వాతావరణ శాఖ రాబోయే 24 గంటల్లో మరిన్ని వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. దీనికి తోడు, మూసీ కాలుష్యం, ముఖ్యంగా అతిక్రమణల వల్ల నది నీటి పారుదల సామర్థ్యం తగ్గిందనే ఆందోళన కూడా వ్యక్తమవుతోంది. జనసేన పార్టీ అధ్యక్షుడు, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఈ వరదలపై స్పందిస్తూ, వరద బాధితులకు అండగా నిలవాలని తమ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

**మునిగిపోయిన ఇమ్లీబన్**

హైదరాబాద్ మహానగరాన్ని శుక్రవారం రాత్రి భారీ వర్షాలు అతలాకుతలం చేశాయి. కుండపోత వానకు నగరం అస్తవ్యస్తంగా మారింది. జంట జలాశయాల గేట్లు ఎత్తడంతో మూసీనది ఉగ్రరూపం దాల్చి, మహాత్మా గాంధీ బస్ స్టేషన్ (ఎంజీబీఎస్) ప్రాంగణాన్ని పూర్తిగా ముంచెత్తింది. వందలాది మంది ప్రయాణికులు, ముఖ్యంగా మహిళలు, పిల్లలు గంటల తరబడి బస్టాండ్‌లోనే చిక్కుకుపోయి తీవ్ర భయాందోళనలకు, ఇబ్బందులకు గురయ్యారు. మూసీ ప్రవాహం అర్ధరాత్రి తర్వాత ఒక్కసారిగా పెరిగి, గండిపేట నుంచి నాగోల్ వరకు నది ప్రమాదకర స్థాయిలో ప్రవహించింది. ఈ ఘటనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే స్పందించారు. అర్ధరాత్రి సమయంలోనే ఉన్నత అధికారులతో సమీక్ష నిర్వహించి, బస్టాండ్‌లో చిక్కుకున్న ప్రయాణికులను సురక్షితంగా బయటకు తీసుకురావాలని పోలీసు, జీహెచ్ఎంసీ, జలమండలి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

# ఘనంగా కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకలు

**-నివాళులర్పించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు**

**మంథని :** స్వాతంత్ర్య సమర యోధుడు, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తొలి దశ నుండి మలి దశ వరకు ముందుండి పోరాడిన నాయకుడు,మాజీ మంత్రి కొండా లక్ష్మణ్ బాపూజీ 110వ జయంతి వేడుకలను శనివారం బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. మంథని మాజీ ఏమ్మెల్యే పుట్ట మధుకర్ ఆదేశాల మేరకు మంథని పట్టణంలోని కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి బిఆర్ఎస్ నాయకులు, కార్య కర్తలు అధిక సంఖ్యలో పాల్గొని పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. స్వతంత్ర సమరయోధునిగా తెలం గాణ ఉద్యమకారునిగా, మంత్రిగా ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మంథని బిఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షులు ఏగోలపు శంకర్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బహుజన సేన రాష్ట్ర ఉపాధ్యక్షులు తగరం శంకర్ లాల్, ప్రధాన కార్యదర్శి వేముల లక్ష్మణ్, సింగిల్ విండో డైరెక్టర్లు మాచిడి రాజు గౌడ్, ఆకుల రాజబాబు,గోబ్బురి వంశీ, సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు కనవేని శ్రీనివాస్ యాదవ్, బిఆర్ఎస్ నాయకులు జంజర్ల శేఖర్. పుప్పాల తిరుపతి, ఎస్కేయాకుబ్, ఇర్ఫాన్,పిల్లి సత్య నారాయణ,బండారి శ్రీకాంత్, పీక మల్లేష్, బోనాల




నరేందర్, జనగమ సంతోష్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌తోనే ఇందిరమ్మ ఇళ్లు సాకారం

**నల్గొండ :** తేలకంటిగూడెం లో ఇందిరమ్మ ఇండ్ల సామూహిక గృహ ప్రవేశం కార్యక్రమంలో మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి పాల్గొన్నారు. లబ్ధిదారులకు ఇళ్ల పట్టాలు అందజేసారు. మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి మాట్లాడుతూ మీరు ఇవాళ నాకు అపూర్వ స్వాగతం పలికారు.ధన్యవాదాలు. ఇందిరమ్మ ఇండ్లు ముందు మీ ఊరిలోనే ఇవ్వాలని పైలట్ ప్రాజెక్టుగా తీసుకున్న. స్థలంతో కలిపి ఒక్కో ఇంటికి 15లక్షల పై చిలుకు ఖర్చు చేశాం. నిజమైన పేదవారికి ఇళ్ల పట్టాలు ఇస్తుంటే..గృహ ప్రవేశాల్లో పాల్గొంటే నాకు ఎంతో సంతోషంగా ఉన్నదని అన్నారు. మీరు ఎంతో ఆప్యాయత చూపిస్తారు. మీ కండ్లలో నీళ్లు వస్తే..నా కండ్లలో నీళ్లు తిరుగుతాయి. మీకు ఏ కష్టం వచ్చినా నేను ఉంటా. మిమ్మల్ని కడుపులో పెట్టుకొని కాపాడుకునే బాధ్యత నాది. పేదలకు మేలు జరగాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం ఉండాలే. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చింది కాబట్టే ఇవాళ ఇందిరమ్మ ఇండ్ల కల సాకారం అయింది. ప్రతి ఎకరానికి సాగునీరు అందించే ఏర్పాటు చేస్తున్నాం. మీరు అడిగినవి,అడగనవి అన్ని చేసుకుంటూ పోతున్న. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎంపీటీసీ,జడ్పీటీసీ,సర్పంచ్ లకు ఓటు వేసి ఆశీర్వదించాలిని కోరుతున్న. ఎవరికి ఏ ఆపద వచ్చిన నేను ఉంటా...ఆపదలో ఉన్న వారు ఏ పార్టీ అని ఏనాడు నేను చూడలేదు. కుల,మతాలకు,రాజకీయాలకు అతీతంగా సాయం చేస్తున్నామని అన్నారు.

## డీఎస్పీ పంచరు షాపు నడుపుకునే వ్యక్తి కూతురు?



**వరంగల్ :** ములుగు జిల్లా జేడీ మల్లంపల్లి గ్రామానికి చెందిన మౌనిక జీవితం చిన్నప్పటి నుంచి కష్టాలతోనే సాగింది. కూలీ పనులు చేసే తల్లి సరోజ, చిన్న పంక్చర్ షాపుతో కుటుంబాన్ని నెట్టుకొచ్చిన తండ్రి సమ్మయ్య.. ఇద్దరూ ఉదయం నుంచి సాయంత్రం వరకు శ్రమించేవారు. ఆర్థిక పరిస్థితి ఎంత కఠినంగా ఉన్నా.. వారు కూతురు చదువును మాత్రం ఆపలేదు. వారి త్యాగాలు, కలలని చూసి మౌనిక ప్రభుత్వ కొలువు సంపాదించి.. తల్లిదండ్రుల కష్టానికి ప్రతిఫలం ఇవ్వాలని చిన్నప్పుడే నిర్ణయిం చుకుంది.2020లో డిగ్రీ పూర్తి చేసిన ఆమె.. ఆ తర్వాత పూర్తిగా ఉద్యోగ సాధనపై ఫోకస్ పెట్టింది. కోచింగ్ సెంటర్లకు భారీ ఫీజులు కట్టే పరిస్థితి లేకపోవడంతో.. ఇంట్లోనే తన ప్రిపరేషన్ కొనసాగించింది. గ్రూప్-1 పరీక్షల కోసం రోజుకు 12 గంటలకుపైగా క్రమశిక్షణతో చదివింది. క్రమం తప్పకుండా టెస్ట్ పేపర్లు రాసి.. తన తప్పులను సరిదిద్దుకుంటూ ముందుకు సాగింది. కష్టాలు ఎన్ని వచ్చినా, లక్ష్యాన్ని వదల్లేదు.ఆ పట్టుదల ఫలించింది. తాజాగా విడుదలైన గ్రూప్-1 ఫలితాల్లో మౌనిక 315వ ర్యాంక్ సాధించింది. ఈ ర్యాంక్ ద్వారా ఆమె డీఎస్పీగా ఎంపికైంది. తల్లిదం డ్రులు ఒకప్పుడు చెమటోడ్చి నడిపిన పంక్చర్ షాపు ముందు, ఈరోజు డీఎస్పీగా నిలబడ్డ కూతురి విజయాన్ని చూసి వారి కళ్లలో ఆనందభాష్పాలు మెరిశాయి.మౌనిక గెలుపు కేవలం వ్యక్తిగత విజయమే కాదు.. అనేక పేద, మధ్యతరగతి యువతకు స్ఫూర్తి. శ్రమను ఆయుధంగా మార్చుకుంటే విజయమే నీ సొంతం అవుతుంది అని తన జీవితం ద్వారా నిరూపించింది మౌనిక. గ్రామమంతా ఆమెను అభినందిస్తారు. అం దరూ గొప్ప కూతుర్ని కన్నారు అంటుంటే మౌనిక తల్లిదండ్రులు మురిసిపోతున్నారు.

## కొండా లక్ష్మణ్ బాపూజీకి ఘన నివాళి



**సిద్దిపేట :** కొండ లక్ష్మణ్ బాపూజీ జయంతి వేడుకల్లో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య జిల్లా కలెక్టర్ కె.హైమావతి కలిసి పాల్గొని పూలమాలవేసి నివాళు లర్పించారు.ఈ సమావేశంలో రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ. కొండా లక్ష్మణ్ బాపూజీ తెలంగాణ సమాజానికి చేసిన సేవలు మరవ రానివని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో పెద్దమనిషిగా ముందుండి ఉద్యమానికి, ఉద్యమకారులకు ఎంతో తోడ్పాటు అందించారని అన్నారు. నిబద్ధత కలిగిన రాజకీయవేత్త అని, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన జీవితాంతం పోరాడిన కొండా లక్ష్మణ్ బాపూజీ చిరస్మరణీయులుగా చరిత్రలో నిలిచిపోయారని అన్నారు. జిల్లా కలెక్టర్ కె. హైమావతి మాట్లాడుతూ. తెలంగాణలోని మారుమూల ఆసిఫాబాద్ జిల్లాలో జన్మించి శ్వాశక్తితో ఉన్నత విద్యనభ్యశించి అడ్వకేట్ గా ఎదిగారు. అనంతరం ప్రజాప్రతినిదిగా తెలంగాణా తొలి మరియు మలి దశ ఉద్యమాలలో చురుగ్గా పాల్గొని ఉద్యమానికి చేయుతనందించిన గొప్ప ఉద్యమకారుడు కొండా లక్ష్మణ్ అని ఆయన సేవలు మరువ లేనివని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ అభివృద్ధి అధికారి సయ్యద్ రఫీ, ఇతర ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఐటిఐలో అధునాతన సాంకేతిక కేంద్ర ఏటీసీ ప్రారంభోత్సవ కార్యక్రమం

**సిద్దిపేట :** కుకునూ రుపల్లి ప్రభుత్వ ఐటిఐలో అధునాతన సాంకేతిక కేంద్ర ఏటీసీ ప్రారంభోత్సవ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ కె. హైమావతి జిల్లా అదనపు కలెక్టర్ గరిమా అగ్రవాల్ తో కలిసి పాల్గొన్నారు. ముందుగా హైదరాబాద్ లోని మల్లేపల్లి నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రాష్ట్ర మొత్తం 65 అధునాతన సాంకేతిక కేంద్రాలను మంత్రులతో కలిసి వర్చువల్ గా ప్రారంబించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.జీవితంలో ఒక నిర్దిష్టమైన లక్ష్యాన్ని ఎంచుకోవాలి. లక్ష్యం కోసం ఒక ప్రణాళిక ప్రకారం ముందుకెళ్లాలి. వచ్చిన ప్రతి ఒక్క అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. మారుతున్న కాలం తో సాంకేతిక నైపుణ్యం అలవర్చుకోవాలి. ప్రభుత్వం విద్యార్థులలో ఉన్న నైపుణ్యాలను బహిర్గతం చేసి వారికి ఉపాధి అవకాశాలు అందించడం కోసం అధునాతన సాంకేతిక కేంద్రాలను ఏర్పాటు చేసి ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుంది. ఐటిఐ లలో కొత్త కొత్త కోర్సులు చేర్చి శిక్షణ పొందిన ప్రతి ఒక్కరు ఉపాధి అందించేలా రూపొందించడం జరిగిందని ఈ సువర్ణ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ శిక్షణతో తక్షిణ ఉపాదితో పాటు పై చదువులు సైతం చేసుకోవచ్చునీ విద్యార్థులకు సూచించారు.అనంతరం చెక్కపై మిషన్ ద్వారా బొమ్మలు చేసే విధానాన్ని పరిశీలించి చెక్కతో విద్యార్థులు చేసిన పలు పరికరాల ను పరిశీలించి అభినందించారు.ఈ కార్యక్రమంలో ఐటిఐ ప్రిన్సిపల్ రమణ, టిజిఐఐసి, మార్కెట్ కమిటీ చైర్మన్ తదితరుల పాల్గొన్నారు.